ఆదివారం

ప్రజాశక్తి

డిసెంబర్ 5, 2004

6-12-04
Entered



వికలాంగులైనా .... ఎందులో తక్కువా?!

హ్యాపీ బర్త్‌డే

(5-12-2004నుండి 11-12-2004వరకు)

కౌషిక్
డిసెంబర్-5
అమృత-బిక్షపతి
పర్వేద-రంగారెడ్డి

సిహెచ్. హృషీకేష్
3సం॥. 5.12.2001
మంజుల-వేణు
ఖమ్మం

డేవిడ్ లిక్విస్టన్
1సం॥. 5.12.2003
మరియలత-సురేష్
పాణ్యం-కర్నూలు

ఆర్. ప్రవళిక
4సం॥. 5.12.2000
విజయలక్ష్మి-రామిరెడ్డి
విజయవాడ

వి.దిలీప్‌కుమార్
4సం॥. 5.12.2000
అనురాధాదేవి-మురళీకృష
చీడిగ-కాకినాడ

చాట్ల ప్రణయ్‌కుమార్
1సం॥. 5.12.2003
నర్సమ్మ-మిత్ర
ఖమ్మం

బొజ్జా గోపీకృష్ణ
డిసెంబర్-6
అనసూర్య-సుబ్బారావు
తాడేపల్లి-గుంటూరు

బి. ఆదిత్య
6సం॥. 6.12.1998
పద్మజ-బసవేశ్వరరావు
విజయవాడ

ఎస్‌కె.హఫ్రఫ్
3సం॥. 6.12.2001
ఆఫ్రీన్-అన్వర్
ముత్తుకూరు-నెల్లూరు

ఎ. తేజ
1సం॥. 6.12.2003
లక్ష్మీదేవి-శ్రీనివాసరెడ్డి
రామకృష్ణాపురం-విజయవాడ

సురకంటి వరుణ్‌రెడ్డి
7 సం॥. 7-12-1997
ఝాన్సీ-ప్రభాకర్‌రెడ్డి
గొల్లగూడెం-ఖమ్మం

పి. అవినాష్
1సం॥. 7.12.2003
విజయ-నాగేశ్వరరావు
జంగంవారిపల్లె-ప్రకాశం

జె.లిఖిత
డిసెంబర్-8
స్వప్న-సత్యనారాయణరెడ్డి
ఖమ్మం

తుమ్మల సుజన్
7సం॥. 8.12.1997
పద్మ-వీరారెడ్డి
న్యూవిద్యానగర్‌కాలనీ-నల్లగొండ

స్వాతీ అపర్ణ-లక్ష్మీప్రసన్న
డిసెంబర్-8
కామేశ్వరి-సుబ్రహ్మణ్యం
కాకినాడ-తూ॥గో

మరికొన్ని ఫొటోలు 3వ కవర్ పేజీలో చూడండి

లీడర్స్ మెయిల్

టు ది ఎడిటర్, ప్రజాశక్తి, ఆదివారం అనుబంధం

కథ కంచికి...

21వ తేదీ ఆదివారం సంచిక కవర్‌స్టోరీ "కథ కంచికి...మనం...?" లో రచయిత విన్నవించినట్లు 'ఆధ్యాత్మిక సంస్థలను తమవిగా చేసుకునే ఈ మతోన్మాదుల ప్రయత్నాలు కడు ప్రమాదకరమైనవి. ఇంటర్వ్యూలో దాశరథి రంగాచార్య గారు అన్నట్లు ఈ పీఠాధిపతులకంటే ఐదేళ్ళకొకసారి మారే రాజకీయనాయకులే నయం. ఒక హత్యానేరారోపణకు గురై, జైలుకి పోవలసివచ్చింది కదా... ఆయన ఇంకా కంచికి పీఠాధిపతి ఎలా అవుతారు? చట్టం

దృష్టిలో అందరూ సమానమే.

-సిరిపురపు రామకోటేశ్వరరావు,
ఎనికేపాడు, విజయవాడ రూరల్.

కంచిపీఠం కథ

కవర్‌స్టోరీలో కంచిపీఠం పూర్వాపరాలు, శంకరాచార్యులుగా పీఠం ఎక్కుతున్నవారి వివరాలు తెలుసుకోగలిగాం. కంచి పీఠం వెనుక ఇంత ఆస్తి, దానిపై పెత్తనం గురించి చదివితే ఆశ్చర్యమేసింది. ఏమైనా దైవచింతన గలవారికి ఇలాంటివి కూడదు.

-సతీష్ కుమార్,
జడలపేట, వరంగల్‌జిల్లా.

పుల్లమ్మ కథ ఆదర్శప్రాయం

రియల్‌స్టోరీలో ప్రచురించిన వీరనారి పుల్లమ్మ వ్యాసం నన్ను ఆకట్టుకుంది. నిజాం దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకపోరులో భర్త అడుగుజాడలో ప్రయాణించిన పుల్లమ్మ నారీలోకానికి స్ఫూర్తిదాయకం. ఆమె గురించి వెలుగులోకి తీసుకువచ్చిన ఆదివారం సంచికకు అభినందనలు. వరంగల్ జిల్లాలో తెలంగాణా రైతాంగ సాయుధపోరాటాలు ఎన్నో జరిగాయి. ఆ పోరులో ఎందరో మహిళలు పాల్గొన్నారు. వారందరూ వెలుగులోకి రాకపోవచ్చు. అలాంటి వారి వివరాలతో మరింత మంది వీరనారీమణుల గురించి కూడా రాయమని కోరిక.

-కొడిశాల లత,
మణుగూరు, ఖమ్మంజిల్లా.

వీరనారి

పుల్లమ్మ వీరోచిత పోరాటం గురించి బాగా రాశారు. అయిలమ్మ, పుల్లమ్మ లాంటి మహిళల పోరాటం గురించి పాఠ్యపుస్తకాలలో చేర్చాలి. పుల్లమ్మ లాంటి వారికి ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరం.

-దాసరి క్రాంతి,
చంద్రుకొండ, ఖమ్మంజిల్లా.

రియల్‌స్టోరీ

పుల్లమ్మ గురించి వచ్చిన రియల్‌స్టోరీ మమ్ములను ఆద్యంతం ఆసక్తితో చదివించింది. చక్కటి రియల్‌స్టోరీ.

- ఇందిర, స్వాతి, శ్రావణి,
వరంగల్.



కథ బాగుంది

తమ పిల్లలపై అమితమైన ఒత్తిడి పెడితే బాగా చదివే పిల్లలు కూడా తమ ఆత్మస్థయిర్యం కోల్పోయి ఎలా ఆత్మహత్య భావనకు వెళతారో 'ఆత్మహత్య' కథ ద్వారా తెలుస్తుంది. కనీసం అలాంటి వాళ్ళను కథలో స్టేషన్‌మాస్టారుగారిలా ఓదార్చేవారున్నా కొంత మేలు.

-సూర్యప్రకాశరావు, టీచర్,
శ్రీకాకుళం.

మనలో మాట

మాటవరస...

మాటలొచ్చు గదాని...

నోటికి ఏమొస్తే అది కక్కేయడం పద్ధతికాదు!

మనిషిహోదాని మహోన్నతంగా నిలబెట్టేది మాటే... అతని చిరునామా చెదలు పట్టే దుస్థితికి తెచ్చేదీ మాటే!

మనసులో ఏమున్నా...

మాట మాత్రం పదిలంగా ఉపయోగించాలి!

మనసు మురికి కూపమే కావచ్చు. దుర్మార్గానికి నిలయమే కావచ్చు. పచ్చటి బతుకుని చూసి ఓర్చుకోలేకపోవచ్చు. మనసునిండా ఈ బాపతు లక్షణాలు ఎన్ని వున్నా అవి కనిపించేలా మాటాడితే కథ నడవదు!

మెత్తగా మాట్లాడగల నేర్పు ఒక్కటుంటే చాలు - అన్నీ సర్దుకుపోతాయి. గొప్ప మర్యాదస్థుడిగా ఆ మనిషి మంచి పేరు తెచ్చుకుంటాడు!

మనసు మంచిదే కావచ్చు. దాపరికాలుండకపోవచ్చు. ద్రోహచింతనకు తావుండకపోవచ్చు. కల్లాకపటం తెలీకపోవచ్చు. ఈ సుగుణాలెన్నివున్నా మాటతీరు బావుండకపోతే - ఛీ పొమ్మంటారు. పలకరిస్తే పారిపోతారు!

అందుకిది చిన్న ఉదాహరణ. చిత్తగించండి!

"నేను బందరు వెళ్ళేను. ఎందుకెళ్ళేనో అడుగు?"

"అవును. ఎందుకెళ్లేవు?"

"అడుక్కు తినటానికి వెళ్ళేను. ఎందుకేమిటి పిచ్చిప్రశ్న! అక్కడ ఎల్లయిసీలో పనిపడింది. వెళ్ళేను. ఏం పనో అడుగు?"

"ఏం పని?"

"చెత్త ప్రశ్న. ఎల్లయిసీలో ఏం పనుంటుంది? అప్పుకోసం వెళ్ళేను. అప్పెందుకని అడగవే?"

"అవును. ఎందుకూ అప్పు?"

"దిక్కుమాలిన ప్రశ్న. అప్పులెందుకు చేస్తారు. అమ్మాయికి పెళ్ళి చేద్దామనుకుంటున్నాను. పెళ్ళెప్పుడని అడగవే?"

"అవును. పెళ్ళెప్పుడూ?"

"దరిద్రగొట్టు ప్రశ్న. ఎప్పుడో పెట్టుకున్న పెళ్ళికి ఇప్పుడే ఎందుకు చేస్తాను అప్పు? వచ్చేనెల పదహారున పెళ్ళి. అబ్బాయి ఏం చేస్తాడో. అడగవే?"

అడిగేవాడికి బుద్ధి వుంటే - అడిగే ప్రతి ప్రశ్నకీ మురికి తిట్లు తింటూ ఏమడుగుతాడు?

❖

ఈ సంచికలో . . .

ఔరా!	. . .	3
కార్టూన్ కదంబం...	. . .	4
కవర్ స్టోరీ	. . .	5
జీవనశైలి	. . .	10
బాలల కథ	. . .	11
బాలనేస్తాలు	. . .	12
ఇంతిసంగతులు	. . .	16
కచేరి	. . .	17
ఆరోగ్యం	. . .	18
పుస్తక పరిచయం	. . .	20
న్యాయసలహాలు	. . .	24

ఇంకా...

'టోకెన్ నెంబర్ థర్టీన్....' కథ . . . 8, 9

నిశ్శబ్ద సంగీతం
రియల్ స్టోరీ . . . 14, 15



కనువిందు చేసే కులూ-మనాలి
టూరిస్ట్‌గైడ్ . . . 21

సినీరంగ భీష్మ
డి.వి.ఎస్.రాజు
కళాసాహితి . . . 22, 23

"ఎక్స్క్యూజ్‌మీ అండ్ థాంక్యూ..."

పాలస్తీనా నేత యాసర్ అరాఫత్‌ను మనసులో తలుచుకొని "మీరు నన్ను క్షమించేశాక...మీకు మిక్కిలి ధన్యవాదాలు" అనుకున్నాడు లాలూ యాదవ్‌జీ. ఇటీవలే చనిపోయిన యాసర్ అరాఫత్ అంత్యక్రియలకు హాజరవ్వడానికి సదరు మన మంత్రివరేణ్యులు లాలూజీ కైరోలో విమానం దిగీదిగ్గానే దక్షిణాసియా దేశాలకు చెందిన తోటి ప్రయాణీకులో, ఎదురుప్రయాణీకులో గానీ ఓ గుంపు ఆయన చుట్టూ మూగేసి తమ చేతుల్లో ఉన్న న్యూస్ పేపరుమీదో, వారపత్రికలమీదో, సిగరెట్టు పెట్టెలపైనో, అగ్గిపెట్టెల కిందో లాలూమహాన్ ఆటోగ్రాఫ్ పెట్టించుకున్నారు. "హమ్ ఫేమస్ హో గయా...హహ్హహ్హా" అని హాడలిపోయేలా ఆనందపడిపోయార్ట. ఆ వెంటనే మనమెుచ్చింది... అరాఫత్ అంత్యక్రియలక్కదా....నుకుని, సర్దుకుని "మాఫ్ కీజియే అరాఫత్‌జీ... షుక్రియా" అని మనసులో చింతానందా క్రాంతులయ్యార్ట! (క్షమించండి అరాఫత్‌గారు... ధన్యవాదాలు)



కబేళా శాఖా మాత్యులు (మాజీ)

"అరుణ్‌శౌరి గారు ఇటీవల ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ అరుణ్‌జైట్లీసాబ్ బిజేపీ గురించి చెప్పుకుంటారు. సురేష్‌ప్రభు శివసేన గురించి వాక్రుస్తారు. మీకు తెలుసు నేను నా గురించే చెప్పుకుంటాను" అనీసినాడా బాబు. దానికి ఆడనే టేజీమీన కూకున్న జెయిటిలీబాబు, ప్రబూసారూ ఇతగాడేటిలా పేలిపోతన్నాడనేసి ఒకలు కారాలు, మరొకలు మిరియాలు నూరేత్తన్నారు. అరుణశవురయ్యకి బిజెపి పార్టీ లోనా, బయిటా మాట నెగ్గడం నేదుమరి! అసలే ఇతగాను మంత్రిగోరుగా ఉన్నప్పుడు గవర్మెంటు పెట్టుబడెట్టిన ప్యాక్టరీలను నరికేసే "కబేళా (మన అప్పన్నకి నోరుతిరగని . డిసిన్వెస్ట్‌మెంట్)శాఖ" పని చూసేవోడు కదా... మన పదవుల్నెక్కడ నరికేత్తడోననేసీ... మన పరువుల్నే కబేళాకెక్కిత్తాడోననేసీ... తెగ బయపడిపోతన్నరాల్లు. అందుకనే ఈ శవురయ్యమీన ఓ కన్నేసుంచమని తమ పార్టీవోల్లకు చెప్పాలనుకుంతన్నరు మరి!

"నాకో చిటికెనవేలు అర్జంట్"

ఇలాంటి ఆర్డర్‌లకు ఈ జపాన్ అమ్మాజి యమ బిజీబిజీ అయిపోయింది. ప్రస్తుత సీజన్‌లో కృత్రిమ అవయవాలు తయారుచేసే యుకాకో ఫుకుషిమా ఊపిరిసలపనంత పనిలో ఉంటుంది. ఎందుకంటే ఈ మాసంలో కొందరు దోపిడీ ముఠా సభ్యులు పశ్చాత్తాపపడిపోయే జపాను సంప్రదాయ క్రతువేదో ఉందిట. తాము దోపిడీ ముఠాలో చేరినప్పుడు తెగ్గోసుకున్న వేలు తిరిగి అతికించుకోవాల్సివుంది. "నా శరీరపు రంగుకి మాచ్‌అయ్యే చిటికెనవేలు తొందరగా చేసియ్యమ్మా ఫుకుషిమా తల్లీ" అని ఇలాంటి క్లయింట్లు ఈమె షాపు చుట్టూ తెగ తిరుగుతున్నారుట!

కార్టూన్ కదంబం



మీరు కూడా ఆగ్రహిస్తారేమోనని
విలేకరులంతా ఇలా...
హిందుత్వపై ప్రశ్నలడిగినందుకు
గెటౌట్ అంటూ
విలేకరిపై జోషి
ఆగ్రహం



ఇంజనేదీ
తెలంగాణ
కార్మికశాఖ
మంత్రిగా
బాధ్యతలు
స్వీకరించిన
కెసిఆర్

హిమాలయాల్లో ఉమ అడ్రస్ తెలుసుట సార్
బుజ్జగించి తీసుకువస్తానంటున్నాడు!
ఉమ తిరిగి
పార్టీలోకి వచ్చే
అవకాశాలున్నాయి
—అద్వానీ
నారు

తగిన ప్రోత్సాహమూ, శ్రద్ధా ఈ సమాజం చూపిస్తే...వికలాంగులైతేనేం...ఎందులో తక్కువా?! అసలు వికలాంగులు అనేకంటే భౌతిక సవాల్‌ను ఎదురిస్తున్నవాళ్ళు(ఫిజికల్లీ ఛాలెంజ్డ్ పర్సన్స్) అందాం. తన తోటి అంధులకు బ్రెయిలీ లిపిని అందించిన లూయిస్ బ్రెయిలీ నుండి అన్నిరకాల శారీరక అడ్డంకులున్నా ఎదిరించి ఎన్నో విజయాలు చేసిచూపిన మహిళ హెలన్ కెల్లర్ వరకూ ఎందర్నో చూస్తే, వారు ఎందులో తక్కువ అనిపించక మానదు. అలాంటివారు 'ద రియల్‌మేన్' లాంటి నవలాసాహిత్యాలకు కూడా ప్రేరకులయ్యారు.

వికలాంగులైనా... ఎందులో తక్కువ?!

అమృత

మీరు అమీర్‌ఖాన్ తీసిన లగాన్ సినిమా చూశారా... అందులోని క్రికెట్ టీమ్‌లో స్పిన్ బౌలర్ మనవాడే. వికలాంగుడు... అయితేనేం అదరగొట్టలా! నిజజీవితంలోకూడా వికలాంగులతో ఓ సాహసకార్యం చేసి ప్రపంచాన్నే అబ్బురపరిచాడు హ్యాట్ ఫీల్డ్. ఇతని గురించి రెండు ముక్కల్లో తెలుసుకుందాం... హ్యాట్ ఫీల్డ్‌కు అవయవ లోపం లేకపోయినా ఒకటి కాదు, రెండుకాదు, ఎనిమిది సార్లు ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. అయితేనేం, బలహీనుణ్ణంటూ చేతులు ముడుచుకుని కూర్చోలేదు. చిన్న పడవలో సముద్రాన్ని దాటి తన సత్తా నిరూపించుకున్నాడు. వికలాంగులంటే చులకన భావాన్ని తొలగించేందుకే ఈ సాహసం అంటాడు. అంతటితో ఆగలేదు. పోలియో వచ్చి రెండుకాళ్ళూ చచ్చుపడిన బ్రియాన్ రివరెండ్, ఎడమకాలు కోల్పోయిన పాల్ బర్న్, వెన్నెముక విరిగిపోయి సరిగా నిలబడలేని డేవిడ్ హోడర్, మెదడు-తొడ ఎముక దెబ్బతిన్న స్టువర్ట్ బోర్హామ్, కాలులేని గ్రెగ్ విలియమ్స్, పాల్ హెబ్లెత్‌వైట్, కరోలిన్ డేవిడ్ అనే మహిళ, ఫైజల్ స్మిత్, క్రిస్ఆగ్, డేవిడ్ టైట్, జాన్ రిచ్, లెస్లీబౌడెన్... ఇలా 14 మందితో ఓ బృందాన్ని ఏర్పాటు చేశాడు. వాళ్ళు పధ్నాలుగు మందీ వికలాంగులే. అయితేనేం?! లోకాన్ని చుట్టిరాగల గుండె నిబ్బరం మనోస్థయిర్యం వాళ్ళకున్నాయి. అందుకే ప్రమాదకరమైన అట్లాంటిక్ సముద్రంపై అద్భుతమైన సాహసయాత్ర చేశారు. సకలాంగులు సైతం నోటిమీద వేలేసుకునేలా చేశారు.

ప్రపంచంలో వివిధ రకాల అంగవైకల్యాలతో బాధపడేవాళ్ళు చాలామంది సమాజంలో ఇమడలేక తమకంటూ ఓ ప్రత్యేక ప్రపంచాన్ని నిర్మించుకుని అందులో కుమిలిపోతుంటారు. అటువంటి వారిలో గుండె ధైర్యం, ఆత్మస్థయిర్యం కలిగించి, అంగవికలురు అయినప్పటికీ తామేమీ తక్కువ కాదు అనే భావన కలుగచేయాలి. ఐదేళ్ళ కిందట జరిగిన కార్గిల్ యుద్ధాన్నే చూద్దాం. అందులో ప్రాణాలు కోల్పోయిన సైనికులకన్నా, వికలాంగులైన సైనికుల సంఖ్య ఎన్నో రెట్లు ఎక్కువ. వీరికిక సరిహద్దులలో పోరాటం చేసే అవకాశమే లేదు. కానీ జీవిత రణరంగంలో మాత్రం నిత్యం పోరాటమే. యుద్ధం మిగిల్చిన గాయాల నుంచి వారు కోలుకోవడమే ఒక యజ్ఞం. అయితే, మన యోధులు చాలా వరకు కోలుకున్నారు. యాదవ్‌నే చూడండి...

1999 జూన్‌లో టైగర్‌హిల్‌పై మందుపాతర పేలి యాదవ్ ఎడమకాలిని కోల్పోయాడు. అతనికి జీవితంపై విరక్తి కలిగింది. అయితే 'కేర్ టుడే' అనే సంస్థ ఆయన ఇంటికి మరుగుదొడ్డి, నీటి వసతిని ఏర్పాటు చేసి యాదవ్‌లో కొంత ఉత్సాహం నింపింది. తరువాత హర్యానాలోని గుర్‌గావ్‌లో ఓ స్థలాన్ని కొనుక్కోవటానికి ఆర్థికంగా సహాయపడింది. దాంతో ఆయనకు జీవితంపై ఆశలు చిగురించాయి. ఇప్పుడాయన ఓ ఆయిల్ ఏజెన్సీ నిర్వహిస్తున్నారు. వికలాంగులు ఎందులోనూ తక్కువ కాదు. వాళ్ల శక్తి వాళ్ళకు తెలీదు. ఒక్క మాటలో చెప్పాలంటే మన పురాణ గాథల్లోని ఆంజనేయస్వామి అంతటివారు. మయూరి సినిమాలో నభూతో నభవిష్యతి అన్నరీతిలో జైపూర్ కాలుతో నర్తించి తెలుగు సినీ వీక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన సుధా చంద్రన్ ఇప్పటికీ హిందీ టీవీ సీరియల్స్‌లో నటిస్తూ తననితాను నిరూపించుకుంటోంది. కండలుతిరిగిన శరీర దారుఢ్యంతో 'ఫస్ట్ బ్లడ్', 'రాంబో'... వంటి చిత్రాలలో నటించి ప్రపంచ విఖ్యాతిగాంచిన నటుడు సిల్వెస్టర్ స్టాలోన్‌కు చిన్నతనంలో పోలియో వచ్చింది. దాన్ని అధిగమించి ఈ స్థాయికి చేరడం వెనుక ఎంత కృషి, పట్టుదల ఉందో వాళ్ళని చూస్తేనే తెలుస్తుంది. మరో విషయం వింటే, మనం ఆశ్చర్యంతో నోరు తెరుస్తాం... డగ్లస్ అనే ఒక సైనికుడు యుద్ధంలో రెండు కాళ్ళూ పోగొట్టుకున్నాడు. అయినాసరే, చెక్క కాళ్లు తగిలించుకుని, బాంబర్ విమానాన్ని నడుపుతూ యుద్ధంలో పాల్గొన్నాడు. ఎక్కడివరకో ఎందుకు, మనకు నిత్యం కనిపించే అంధుల్లో చాలామంది స్లైబర్‌ను పెట్టుకుని చదువుతున్న విషయం ఎంతమందికి తెలుసు? మూగ-చెవిటివారు సైన్ లాంగ్వేజ్‌లో వేళ్ళు కదుపుతూ ఇంగ్లీషులో పలకరించు కోవటమే కాదు, జోకులు వేసుకుని హాయిగా నవ్వుకుంటున్నారు కూడా. ఒంటిచేత్తో ఇంజనీరింగ్, డాక్టర్ కోర్సులు చేస్తున్నవారు మన రాష్ట్రంలో ఉన్నారు. ఈ వ్యాసంలో ఉన్న ఫోటోల్లో ఉన్న వాళ్ళని చూడండి. వీళ్ళంతా తాము అవిటివాళ్ళమని దిగాలుపడి కూర్చుంటే ఈ స్థాయికి చేరేవారేనా? డిసెంబర్ 3వ తేదీని తమ అంతర్జాతీయ దినంగా జరుపుకునే వారేనా?

అయితే ఇక్కడొచ్చిన చిక్కల్లా ప్రభుత్వ పరంగానే. మన రాష్ట్రంలో అంగవికలుర అభ్యున్నతి కోసం జరుగుతున్న ప్రయత్నాలు నీటిమీద రాతలేనని



లూయిస్ బ్రెయిలీ

అంధుల విజ్ఞాన వికాసానికి దోహదం చేసిన బ్రెయిలీ లిపి రూపకర్త లూయిస్ బ్రెయిలీ. ఆయన జీవితం వెలుగునీడల సంగమం. అయినా ఏనాడూ చింతించలేదు. తండ్రి చెప్పులుకుట్టే షాపులోని చురకత్తి, తోలుముక్కలతో ఆడుకుంటుండగా సంభవించిన దుర్ఘటనలో మూడేళ్ళ బ్రెయిలీ కళ్లు పోగొట్టుకున్నాడు. చదువుకునే వయసులో బ్రెయిలీ చేతివేళ్ళతో అక్షరాలను తాకుతూ నేర్చుకున్నాడు. తరువాత పారిస్‌లోని ఓ స్కూల్లో చేరాడు. 15వ ఏటనే అదే స్కూల్లో ఉపాధ్యాయుడిగా నియమితుడయ్యాడంటే సామాన్యమైన విషయం కాదు. కొద్ది కాలంలోనే ఛార్లెస్ అనే ఆర్మీ ఆఫీసర్‌తో కలిసి 12 చుక్కలతో ఓ స్క్రిప్టు తయారుచేశాడు. దీని పేరు నైట్ స్క్రిప్ట్. దీన్ని స్కూల్లో పిల్లలకు కూడా నేర్పించాడు. తరువాత ఆరు చుక్కలతో లిపిని తయారుచేశాడు. అప్పట్లో రాయల్ సొసైటీ అనుమతినివ్వకపోవడంతో బ్రెయిలీ నిరాశతో మంచాన పడ్డాడు. క్రమంగా క్షయవ్యాధి అతడ్ని చుట్టేసింది. చివరకు అదే వ్యాధితో అతను మృతి చెందాడు. అయితే రెండు సంవత్సరాల తరువాత బ్రెయిలీ లిపికి అధికారమైన గుర్తింపు లభించింది.

నిర్ద్వంద్వంగా చెప్పవచ్చు. సమస్యల పరిష్కారం కోసం అవిటివారు తరచూ వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేయటమే ఇందుకు తార్కాణం. వాస్తవంగా వికలాంగుల సంక్షేమం కోసం 1981లో ఏర్పాటైన రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంస్థ అనేక వైకల్యాలతో సతమతమవుతోంది. ఈ సంస్థను విభజించి, 1983లో ప్రత్యేకంగా ఓ కమిషనరేట్‌ను కూడా నెలకొల్పారు. అయినప్పటికీ నిధుల కొరతతో కుంటి నడక నడుస్తోంది. హాస్టల్ అద్దెలే సక్రమంగా చెల్లించలేని కమిషనరేట్, వికలాంగులకు ఏ సౌకర్యాలు కల్పించగలుగుతుంది? ఇదే అంశంపై సంస్థలోని ఓ ఉద్యోగి మాట్లాడుతూ ‘వికలాంగుల సంక్షేమ శాఖలో రాజకీయ నాయకుల పైరవీలతో ఎక్కువ మంది సిబ్బందిని నియమించటం జరిగింది. అందువల్ల జీతాలు సక్రమంగా చెల్లించలేకపోతోంది...’ అంటూ మరో గుట్టు రట్టుచేశారు. సంవత్సరాదాయం 14,400 రూపాయలు మించని వికలాంగులకు ఇవ్వాల్సిన కాలిపర్సు(బూట్లు), క్రచస్ (చేతికర్రలు) అందించడంలో వికలాంగుల సంక్షేమశాఖ కొన్ని జిల్లాలలో బోర్లాపడింది. ఇక వికలాంగులు రుణాలు తీసుకోవాలంటే అదో పెద్ద యజ్ఞం. ప్రధానంగా స్వయం ఉపాధి కోసం ఇచ్చే అప్పులు స్వల్పంగానే ఉంటాయి. వీరికిచ్చే రుణంలో వికలాంగుల సహకార సంస్థ 20 శాతం మించకుండా మార్జిన్‌మనీ మంజూరుచేస్తుంది. మొత్తంమీద అప్పు పదివేలకు మించదు. రుణం మంజూరు కావాలంటే వందల్లో చేతులు తడపాల్సివస్తోందని వికలాంగులు మొత్తుకుంటున్నారు. ఇక కొటేషన్ల కోసం పట్టణాలకు వెళితే అదో ఖర్చు. దీనికి ముందు ప్రభుత్వ ఆస్పత్రులలో నిజమైన వికలాంగులు సర్టిఫికెట్ పొందాలంటే యక్ష ప్రశ్నలు, వార్డుబాయి నుంచి ముడుపులు... ఇలా చాలా తతంగం ఉంది. అరకొర సదుపాయాలతో ఇబ్బంది పడుతున్న వికలాంగుల్ని మరింత ఇబ్బందిపెట్టే విధంగా నకిలీ వికలాంగులు ఈ మధ్య కాలంలో పుట్టుకొస్తున్నారు. వాళ్ళు మాత్రం దొంగ సర్టిఫికెట్లతో సౌకర్యాలు పొందుతున్నారు. వీళ్ల పని పట్టకపోతే నిజమైన అంగవికలురకు న్యాయం జరగకపోగా, అన్యాయం జరిగే ప్రమాదం ఉంది.

రాష్ట్రంలో 13,64,981 మంది వికలాంగులు ఉన్నట్లు 2001 జనాభా లెక్కలు చెపుతున్నాయి. అయితే 45 లక్షల మంది వికలాంగులున్నట్లు అధికారులే అనధికారికంగా చెపుతున్నారు. ఇంత తేడా ఎలావచ్చిందంటే... నాలుగువేల మంది వికలాంగుల రెసిడెన్షియల్ స్కూల్స్, హోమ్స్‌లో ఉన్నారు. వీళ్ళ సంఖ్య జనాభా లెక్కల్లో చేరలేదు. అదేవిధంగా 23 జిల్లాల నుంచి ఎంతోమంది హైదరాబాద్ నగరానికి తరలివస్తున్నారు. వీరి గురించి కూడా జనాభా లెక్కల్లో ప్రస్తావనలేదు. ఇంకా లోతుల్లోకి వెళితే... జనాభా లెక్కల ప్రకారం తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కువమంది వికలాంగులున్నట్లు లెక్కలు చూపిస్తున్నాయి. అయితే వాస్తవానికి నల్గొండ జిల్లాలోనే ఎక్కువ మంది ఉన్నారనేది నగ్నసత్యం. దీన్ని అధికారులుకూడా అంగీకరిస్తున్నారు. పైగా లెప్రసీక్యూర్డ్ వారిని ఈ జనాభా లెక్కల్లో చేర్చలేదు. అందుకే వాస్తవ గణాంకాలు అందాలంటే వికలాంగుల కోసం ప్రత్యేకంగా లెక్కలు తీయాలి.

మన దేశంలో మొత్తంమీద వికలాంగుల పరిస్థితిని సమీక్షిస్తే, పథకాలు నత్తనడక, పనితీరు పేలవం. ఎక్కడివరకో ఎందుకు 1981లో ఐక్యరాజ్యసమితి, 1993లో సార్క్ వికలాంగుల సంవత్సరాలుగా ప్రకటించాయి. అవి ఏమీ ఒరగబెట్టకుండానే కాలగర్భంలో కలిసిపోయాయి. వికలాంగుల సంక్షేమానికి కృషి చేయడమంటే సాదాసీదా వ్యవహారంకాదు. వారికి పునరావాసం కల్పించి, అర్థవంతమైన జీవితం గడిపే విధంగా ప్రోత్సహించాలి. ఎందుకంటే సమాజంలో మానసికంగా, శారీరకంగా బలహీనంగా ఉన్న వర్గాలకు సైతం న్యాయం, మానవత్వం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రాజ్యాంగంలోని 15(4), 16(6) అధికరణలే స్పష్టం చేస్తున్నాయి. కానీ ప్రభుత్వం కన్నా కొన్ని స్వచ్ఛంద సంస్థలే



రెండు కాళ్లు లేకపోయినా... వెనుకాడని మనోధైర్యం

పదిహేనేళ్ల వయస్సులో సైకిల్‌పై వెడుతూ బ్రిడ్జి దాటుతున్న రామలింగాన్ని వెనుకవైపు నుంచి వచ్చిన లారీ ఢీకొంది. దీంతో రెండుకాళ్లు కోల్పోయాడు. తూర్పుగోదావరి జిల్లా కేంద్రమైన కాకినాడలో వైద్యులు ఇక అతనికి కాళ్లు అతకలేమని తేల్చిచెప్పారు. ఎన్నో అవహేళనలు ...సానుభూతి మాటలు విన్నా ఆ రామలింగం పట్టుదలగా తన పనులు తానే చేసుకునే విషయంలో విజయం సాధించాడు. ప్రస్తుతం ఈ 40 ఏళ్ల మనిషి మండపేటలో ఆదర్శవంతమైన టైలర్. రాష్ట్రంలో అభివృద్ధిపరంగా చెప్పుకోదగిన మండపేట పట్టణంలో కర్తారి రామలింగం పేరు తెలియని వారు లేరు. రామలింగం నాలుగోతరగతి వరకూ చదువుకున్నారు. ఆ తరువాత తండ్రి బట్టలవ్యాపారం చూస్తూ సరదాగా టైలరింగ్ నేర్చుకునేందుకు ప్రయత్నించారు. అప్పట్లో కటింగ్ వరకూ నేర్చుకున్న రామలింగం ప్రమాదం తరువాత టైలరింగ్‌పై పూర్తిగా పట్టుసాధించారు. తన తమ్ముడు చేసిన సాయంతో రామలింగం సొంతంగా టైలరింగ్‌షాపు నిర్వహిస్తున్నారు. ఇతని పరిస్థితి చూసి రిటైర్డ్ ఉద్యోగి ధర్మరాజు ఐదువేల రూపాయలు సాయం చేశారు. దీంతో ఎస్‌టిడి పెట్టిన రామలింగం ఆ డబ్బును తిరిగి ఆరునెలల్లోనే చెల్లించారు. స్వయం కృషికి నిదర్శనంగా ఆర్థికపరిపుష్టి సాధిస్తున్న రామలింగం తన మాటల్లో తరుచుగా చెప్పేది పట్టుదల గురించే. భార్య, కుటుంబసభ్యులు తనను అర్థం చేసుకుని సహకరిస్తున్నారని చెబుతుంటారు. ఫ్యాషన్ టెక్నాలజీలో తనకు అవకాశం ఇస్తే ఎక్కువమందికి ఆదర్శప్రాయంగా నిలువగలనని రామలింగం ధీమా వ్యక్తం చేస్తున్నారు.

– గాదేపల్లి వెంకటరమణమూర్తి, మండపేట రూరల్, తూర్పుగోదావరి జిల్లా.



అంగవైకల్యాన్ని ధిక్కరించిన స్వేచ్ఛా విహంగం రాగతి పండరి

అంగవైకల్యాన్ని ధిక్కరించి తనకంటూ నిర్మించుకున్న కార్టూన్ ప్రపంచంలో ఆమె ఒక స్వేచ్ఛావిహంగం. ఏ అంశాన్ని తీసుకున్నా సున్నితంగా, సుతిమెత్తగా అదే సమయంలో చురుక్కుమనిపించేలా వ్యంగ్య రేఖల ద్వారా ఆవిష్కరించడంలో ఆమె మంచి నేర్పరి. సమకాలీన సామాజిక అంశాలన్నీ ఆమె కార్టూన్లకు వస్తువులే.

సమకాలీన తెలుగు కార్టూనిస్టులలో రాగతి పండరికి ప్రత్యేకమైన ఉంది. అందరిలా సాధారణ జీవితం గడిపేందుకు సహకరించని అంగవైకల్యం నిరాశా నిస్పృహల్లోకి నెట్టకుండా తనలోని సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకునేందుకు దోహదపడింది. ప్రముఖ కార్టూనిస్ట్ జయదేవ్ కార్టూన్ గీతలతో ప్రేరణ పొంది తన ఎనిమిదో ఏట కార్టూన్లు గీయడం ప్రారంభించిన రాగతి పండరి ఇంతవరకు 15వేల పైచిలుకు కార్టూన్లు గీశారు. లక్షలాదిమంది కార్టూన్ ప్రేమికుల ఆదరాభిమానాలు పొందారు.

ఆమె తొలి కార్టూన్ 1972లో ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. ఆ కార్టూన్‌కు రూ. 4ల పారితోషికం అందుకోవడం ఆమె ఉత్సాహాన్ని ద్విగుణీకృతం చేసింది. 1991లో విశాఖ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ కార్టూనిస్ట్ ప్రశంసా పత్రం, 1994లో కూరెళ్ల సాహితీ పురస్కారం, 2001లో మద్రాస్ తెలుగు అకాడమీ పురస్కారం సహా మూడుసార్లు విశాఖ వేలీ జూనియర్ ఛాంబర్ వారి విశిష్ట యువ ప్రతిభామూర్తి అవార్డులు మాత్రమే అందుకున్నారు.

'ఉమెన్ ఆఫ్ మూడ్స్', 'రాజకీయ చదరంగం', 'నవగ్రహం -అనుగ్రహం', చెవిలో పువ్వు, కాలేజీ గర్ల్, ఇద్దరు అమ్మాయిలు కార్టూన్ శీర్షికలను విజయవంతంగా నిర్వహించారు. రేడియోలో హాస్య కథలు కూడా కొన్ని ప్రసారమయ్యాయి. పూర్తిగా పురుషుల ఆధిపత్యమే కొనసాగుతున్న కార్టూన్ ప్రపంచంలో అడుగుపెట్టి వారితో పోటీపడి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న రాగతి పండరి కార్టూన్ కృషికి ప్రజాదరణ తప్ప ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదరణ, ప్రోత్సాహం లభించలేదు. అయినప్పటికి నిరాశ చెందకుండా పాఠకుల అభిమానమే తనకు గొప్ప అవార్డులని వినమ్రంగా చెబుతారు.

- భూస అప్పలరెడ్డి, విశాఖపట్నం

నయమనిపిస్తున్నాయి. ఉదాహరణకు బాబా ఆమ్టే సారథ్యంలో కృషి ప్రశంసనీయం. అక్కడ కాళ్ళూ చేతులూ కోల్పోయిన కుష్టు వ్యాధిగ్రస్తులతోపాటు కొందరు వికలాంగులుకూడా నవిమ్షిగా కూరగాయలను ఉత్పత్తి చేస్తున్నారు. వారు అభివృద్ధి చెందటమే కాకుండా ఆప్రాంత అభివృద్ధికీ తోడ్పడుతున్నారు. అయితే ఇలాంటి సంస్థల సేవలు కేవలం కొంతమందికే అందుతున్నాయి. వికలాంగుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం 1976లో ఓ ఉత్తర్వు జారీ చేసింది. దాని ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో మూడు శాతం రిజర్వేషన్ సౌకర్యం లభించింది. అయితే ఈ రిజర్వేషన్ సదుపాయం వికలాంగులైన నిరుద్యోగుల సంఖ్యను తగ్గించ లేకపోయింది. అందువల్ల దీనికి సంబంధించిన ఓ చట్టం తయారు చేయడానికి రాజీవ్ గాంధీ ప్రభుత్వం 1987 డిసెంబర్ 1న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వహీరుల్ ఇస్లాం అధ్యక్షతన ఓ కమిటీ వేసింది. 1988 జూన్ 28న ఇస్లాం తన నివేదికను అందించారు. అయితే ఇప్పటివరకూ దాని బూజు దులిపినవారు లేరు. ఈ ప్రభుత్వమైనా ఆ పనిచేసి వికలాంగులను ఆదుకుంటుందేమో చూడాలి. ఇప్పటికీ బ్యాక్‌లాగ్ పోస్టులు చాలా శాఖల్లో భర్తీ చేయాల్సే ఉంది. ప్రభుత్వం బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీని 2005 మార్చి 31 వరకు పొడిగించింది.

వికలాంగులుగా గుర్తించండి

మరుగుజ్జులను వికలాంగులుగా గుర్తించాలని ఎంతో కాలంగా వారు కోరుతున్నారు. గత



ఏడాది చంద్రబాబును కలిస్తే త్వరలో గుర్తిస్తామంటూ హామీ ఇచ్చారే తప్ప తర్వాత వారి ప్రస్తావనే రాలేదు. అప్పట్లో వైఎస్ రాజశేఖరరెడ్డి వీరికి సానుకూలంగా స్పందిచారు. తమ ప్రభుత్వం వస్తే మరుగుజ్జులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో నవంబర్ రెండవ వారంలో మరుగుజ్జులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిని కలిశారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి వికలాంగుల కమిషనరేట్ అధికారులకు అప్పగించటంతో, వారు గాంధీ హాస్పిటల్ అధికారులను వివరణ కోరారు. వారు మరుగుజ్జులను వికలాంగులుగా గుర్తించవచ్చో లేదో ఇంకా తేల్చిచెప్పలేదు.

అయితే ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూడ్డం చేతగానివారి లక్షణం. వికలాంగులు కోరుకోవాల్సింది సకలాంగుల జాలి, దయ, కరుణ... వంటి సానుభూతి కాదు. జీవితాన్ని ఛాలెంజ్‌గా తీసుకోవాలి. మరొకరికి ఆదర్శంగా నిలవాలి. అందుకే హద్దులు చెరిపేసి ఆకాశవుటంచులదాకా పయనిద్దాం... వికలాంగులపైనున్న అపోహల్ని తొలగిద్దాం.

అంధత్వాన్ని జయించాడు

తొమ్మిదేళ్ల ప్రాయంలోనే సంగీతానికి ఆయన దగ్గరయ్యారు. పదహారేళ్లకే వయొలిన్‌లో డిప్లమా పొంది పలువురి మన్ననలను చూరగొన్నారు. చింతల సన్యాసిరావు అంధులైనప్పటికీ తనకెప్పుడూ లోపంగా అనిపించలేదని చెబుతున్నారు. 1974లో మొట్టమొదటిసారిగా ఆకాశవాణిలో కచేరీలు ఇవ్వడంతో ప్రారంభమైన ఆయన సంగీత జీవితం ఇప్పటివరకూ వెనుతిరిగి చూడకుండా ప్రముఖుల ప్రసంశలను పొందుతూనే ఉన్నారు. వయొలిన్‌లో ఖండాంతర కీర్తినార్జించిన ద్వారం వెంకటస్వామి నాయుడు (విజయనగరం)కు చెందిన సంప్రదాయ పద్ధతిని సన్యాసిరావు కొనసాగిస్తున్నారు. విజయనగరం మహారాజా ప్రభుత్వ సంగీత కాలేజీలో వయొలిన్‌లో అధ్యాపకులుగా పనిచేస్తోన్న ఆయన అంధత్వాన్ని జయించారని చెప్పొచ్చు. 1988లో తెలుగు విశ్వవిద్యాలయ అంగవికలుర దినోత్సవంలో ఈయనను ఘనంగా సన్మానించారు.

సంగీతం పట్ల ఆసక్తి ఎలా కలిగింది?

నేను గ్రామీణ ప్రాంతానికి చెందిన వాణ్ణి. సంగీత ప్రేరణకు అంధత్వం కూడా ఒక కారణం. పూర్వపు రోజుల్లో అంధులకు బ్రెయిలీ సౌకర్యం ఉందని తెలీదు. చిన్నప్పటి నుంచీ పాటలు పాడుతూ, కచేరీలు ఇచ్చేవాణ్ణి. డోలక్ (మృదంగం) వాయించడం చూసిన ఒక వ్యక్తి విజయనగరం సంగీత కాలేజీకి తీసుకొచ్చారు. అక్కడ కొంతమంది వయొలిన్ వాయించడం విని, చెవులకు ఇంపుగా ఉండడంతో అటువైపు దృష్టి మరలింది.

మీ జీవితంలో గుర్తుండిపోయిన విషయం?

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ద్వారం వెంకటస్వామినాయుడు 'గోల్డ్‌మెడల్'. 1993లో వయొలిన్‌లో నా సేవలకు గుర్తింపు లభించడం జీవితంలో మరచిపోలేనిది. ప్రముఖులు హాజరైన విశాఖపట్నానికి చెందిన త్యాగరాజ సంగీత సభలో నాకు అందజేయడం, పలువురి నుంచి ప్రసంశలు లభించడం ఆనందంగా ఉంది.

ఈ వృత్తిలో ఉండి సాధించినవి?

30ఏళ్లుగా ఇదే వృత్తిలో ఉన్నాను. చాలామందిని తయారు చేశానన్న సంతృప్తి ఉంది. పలువురికి ప్రభుత్వ ఉద్యోగాలు రాకపోయినా గౌరవంగా సంగీత కచేరీలు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. నావద్ద నేర్చుకున్న పలువురు జిల్లా పరిషత్ హైస్కూళ్లలో మ్యూజిక్ టీచర్లుగా స్థిరపడ్డారు. ఆకాశవాణి కేంద్రంలో కూడా పలువురు పనిచేయడం సంతోషంగా ఉంది.

- ఎన్.మధుసూదనరావు, విజయనగరం

కాండ్రేగుల శ్రీనివాసరావు

'టోకెన్ నెంబర్ థర్టీన్....'



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ఎం.వి.పి కాలనీ బ్రాంచీ, విశాఖపట్నం.

ఉమాశంకర్ బ్యాంకు ముందు ఆగి, జేబులో చెక్ తీసి సరిచూసుకుని ఆ బ్రాంచిదే అని నిర్ధారించుకున్నాక, లోపలికి నడిచాడు వడివడిగా.

'సిగ్నేచర్ మీదేనా?' క్లియరింగ్ కౌంటర్‌లో ఉన్నతను చెక్కు వెనుక పరిశీలనగా చూస్తూ అడిగాడు ఉమాశంకర్‌ని.

'అవునుసార్ నాదే !' అన్నాడు.

టోకెన్ నెంబర్ రాసి దానిని రౌండప్ చేశాక టోకెన్‌ని ఉమాశంకర్‌కి అందించాడాయన. థ్యాంక్స్ చెప్పాడు వినయంగా ఉమాశంకర్.

అతడు వృత్తి రీత్యా ఎలక్ట్రీషియన్. నాలుగు రోజుల క్రితం ఓ అపార్ట్‌మెంట్ బిల్డింగ్‌కి వర్క్ చేశాడు. దానికి ప్రతిఫలంగా ఆ బిల్డర్ ఇచ్చిన చెక్ అది. ఉమాశంకర్ పక్కనున్న సోఫాలో చతికిలబడి యథాలాపంగా టోకెన్ వైపు చూశాడు. నెంబర్ థర్టీన్. ఈ నెంబర్ అంటే విదేశీయులు ఎందుకో హడలిచస్తారు. అసలు ఈ నెంబర్‌కీ, వాళ్ళ భయానికి సంబంధం ఏమిటో ? ఐరెన్‌లెగ్ లాంటి నెంబరన్న మాట ! అలాంటి దరిద్రపుగొట్టు నెంబర్ ఇవ్వాళ తనకి వచ్చింది. అంటే ఏదో ఒక కీడు జరుగుతుందన్నమాట. ఒక వేళ జరిగితే ఏం జరుగుతుందసలు? ఎలా జరుగుతుంది?

క్యాష్ తీసుకుని బయటకొచ్చిన తరువాత తన చేతిలో సొమ్మును ఎవరో ఒకరు లాక్కుని పారిపోతారా? లేదా ఏదో విధంగా కన్నుగప్పి కాజేస్తారా? అమ్మో... అలా అయితే ఏంటి దారి?

తన ఆలోచన తనకే భయం కలిగించింది ఉమాశంకర్‌కి.

అయినా తను డ్రా చేసేది పెద్ద మొత్తం ఏమీ కాదు కదా! నాలుగువేల రూపాయలు. అవిపోతే తను బహుశా ఓ రెణ్నెళ్ళు ఇబ్బంది పడాల్సి ఉంటుందేమో ? అంతే... అంతకన్నా ఉపద్రవం జరిగిపోదుకదా ! తనకి తాను సర్ది చెప్పుకున్నాడు. ఏవిటో ఇవ్వాళ తన ఆలోచన్లు పరిపరి విధాలుగా సాగిపోతున్నాయి. తనలో తాను చిన్నగా నవ్వుకున్నాడు. చేతిలో క్యాష్ ఎవరో లాక్కుపోతారనే ఊహ కలవరపరిచింది. పోతే పోనీ రెణ్ణెళ్ళు కష్టమే కదా అని అనుకున్నాక ఊరట కలిగింది.

సమస్యని అటువైపు నుంచి ఆలోచించటం అంటే ఇదే కాబోలు. ఏ సమస్య అయినా రెండోవైపు నుంచి ఆలోచిస్తే తీవ్రత తగ్గి పోతుందంటారు. నిజమే కదా మరి.

'టోకెన్ నెంబర్ థర్టీన్' క్యాష్ కౌంటర్‌లోంచి పిలిచారు. సోఫాలోంచి లేచి అటువైపు నడిచాడు ఉమాశంకర్.

అక్కడ వెయిట్ చేస్తున్న నలుగురి వైపు పరిశీలనగా చూశాడు. తన చేతిలో క్యాష్ తీసుకుని పారిపోయే బాపతులాంటి మనుషులెవరూ అక్కడ అగుపించలేదు. చిన్నగా నవ్వుకుని టోకెన్‌ని క్యాషియర్‌కి అందించాడు.

అతడు ఇస్తున్న క్యాష్ చూడగానే గుండె గుభేల్మంది ఉమాశంకర్‌కి. ఒకటి కాదు, రెండు కాదు. వంద రూపాయల నోట్ల కట్టలు నాలుగింటిని అందిస్తున్నాడు క్యాషియర్. మైగాడ్ ! నాలుగు వేలకి

బదులుగా నలభై వేల రూపాయలు. క్యాషియర్ పరాకు పడ్డాడు. ఇప్పుడేం చేయాలి తను ?

ఒక్కసారిగా రక్త ప్రసరణ హెచ్చు అయి ముచ్చెమటలు పోస్తున్నాయి. తీసుకోవటానికి ధైర్యం చాలటం లేదు ఉమాశంకర్‌కి. మాట్లాడటానికి నోరు పెగలక నిరుత్తుడయి ఉన్నాడు.

"త్వరగా తీసుకోండి సార్!' వెనక నుంచి ఎవరో తొందర చేస్తున్నారు. క్షణం కూడా ఆలస్యం చేయదల్చుకోలేదు. మొండి ధైర్యంతో వణుకుతున్న చేతులు చాచి నలభై వేల రూపాయల నగదును అందుకుని ఫ్యాంటు జేబుల్లో చెరోవైపు రెండేసి కట్టలు కుక్కేసుకుని పరుగులాంటి నడకతో బయటపడ్డాడు.

బ్యాంకు పరిసరాల నుంచి కొంత దూరం నడిచాక గానీ అతడు కుదుటపడలేదు. నాలుగు వేలకి నలభై వేలు. తలుచుకుంటేనే ఉద్విగ్నంగా ఉంది. మనస్సంతా ఆనందంతో నిండిపోయింది. టోకెన్ నెంబర్ థర్టీన్, తనకి కీడు చేస్తుందనుకున్న నెంబర్ మేలు చేసిపెట్టింది.

ఇంటికి చేరాక డబ్బుని బీరువాలో దాచేసి మంచమ్మీద వెల్లకిలా పడుకుని ఆలోచించసాగాడు ఉమాశంకర్.

సాయంత్రం క్యాష్ క్లోజ్ చేశాక షార్ట్ వస్తే ఆ రోజు పేమెంట్స్ అన్నీ వెరిఫై చేస్తారు. అప్పుడు తన నాలుగువేల రూపాయల చెక్కుకి నలభైవేల పేమెంట్ సంగతి బయటపడుతుంది. పడితే పడనియ్. తనది ఎకౌంట్ పే చెక్కు కాదు. కాబట్టి తన అడ్రస్ వారు కనుక్కోలేరు. అప్పుడు చెక్కు ఇచ్చిన బిల్డర్‌ని ఎంక్వయిరీ చేస్తారు. అప్పుడు కూడా తనకి ఎలాంటి ప్రాబ్లమ్ రాదు. ఎందుకంటే బిల్డర్‌కి తన గురించి గానీ, తన ఇంటి గురించి గానీ తెలియదు. కాబట్టి ఈ విషయంలో తనకి రిస్కు లేనట్లే.

ఉమాశంకర్ నిట్టూర్చాడు.

ఇప్పుడు అతని మనస్సంతా హాయిగా ఉంది.

అదనంగా వచ్చిన ముప్పై ఆరు వేల రూపాయిల క్యాష్‌ని ఎలా ఖర్చు చేయాలి? ఓ బైక్ కొనుక్కోవాలి. చాన్నాళ్ళ నాటి తన తీరని కోర్కె అది.

కాదు. తన భార్యకి నగలాంటిది ఏదైనా కొనాలి. కాసు బంగారం కూడా కొనలేని తన అసహాయతని ఎన్నాళ్లగానో ఎత్తి పొడుస్తూనే ఉంది.

అందుకే ఒక్కసారిగా ఆమెను ఆశ్చర్యపరచాలి. తనేంటో నిరూపించుకోవాలి. గుండె నిండుగా వూపిరి పీల్చాడు ఉమాశంకర్.

అంతలోనే అతని ఆలోచన సరళి మారింది.

మంచికో చేడుకో తన చేతికి క్యాష్ అందింది. అందులో పదో పరకో చేర్చి, ఏదైనా మంచి సెంటర్‌లో ఎలక్ట్రికల్ రివైండింగ్ షాపు ఓపెన్ చేస్తే ఎలా ఉంటుంది ? మంచి ఆలోచన. తనకి ఉపాధి దొరికినట్లుంటుంది. లైఫ్‌లో సెటిల్ అయినట్లు ఉంటుంది. అప్పుడు బిల్డర్స్ చుట్టూ తిరిగే అవస్థ తనకి ఉండదు. అందరూ తన చుట్టూనే తిరగాల్సి ఉంటుంది. అదృష్టం కొద్దీ వ్యాపారం బాగుంటే కాలక్రమేణా బైకూ, భార్యకి నగానట్రా కూడా సమకూర్చుకోవచ్చు.

ఈ ఊహ మధురం అనిపించింది ఉమాశంకర్‌కి. ఆ దృశ్యం కళ్ళ ముందుర కదలాడింది. తన షాపు కష్టమర్స్‌తో బిజీగా ఉండటం, బైక్ మీద తను బిజీగా తిరగటం, తన భార్య వంటి నిండా నగలతో, ఖరీదైన చీరలలో కనిపించటం ఇవ్వన్నీ కళ్లముందర కదలాడినాయి.

మంచమ్మీద నుంచి లేచి ఇంట్లో అటూ ఇటూ పచార్లు చేయసాగేడు. మనసు నిలకడగా ఉండటం లేదు. పడుకుంటే నిల్చోవాలని, నిల్చుంటే కూర్చోవాలనీ, కూర్చుంటే ఎక్కడెక్కడో తిరిగి రావాలనీ అనిపిస్తోంది.

చెప్పుల్లో కాళ్ళు దూర్చి బయటకు నడిచాడు. బ్యాంకు సిబ్బంది ఎవరైనా గుర్తుపడితే ఏమిటి దారి ? ఛ....ఛ.... ఇంత జనారణ్యంలో తనని మాత్రమే ఎలా గుర్తుపట్టగలరు. అయినా తనేం వాళ్ల దగ్గర దొంగతనం చేయలేదుగా. వాళ్ల నిర్లక్ష్యం తనకి అదృష్టమై కలిసివచ్చింది. అంతే !

గమ్యం లేని బాటసారిలా ఎక్కడెక్కడో తిరుగుతున్నాడు. దార్లో ఒకరిద్దరు పలుకరించినా తిరిగి బదులీయలేదు. కాళ్లు పీకుతున్న సమయానికి ఇల్లు చేరుకున్నాడు. భార్య వడ్డించిన భోజనం యాంత్రికంగా తినేసి, ఆమె అడిగిన ప్రశ్నలకు ముక్తసరిగా సమాధానం చెప్పేసి మంచమ్మీదకు చేరాడు.

నలభైవేల రూపాయలు నాలుగు నెలల వ్యవధిలో నాలుగు లక్షలయ్యాయి. నాలుగు లక్షలు మరో నాలుగేళ్ళలో నలభై లక్షలుగా మారాయి. చిన్న రివైండింగ్ షాపు స్పేర్స్ షాపుగా మారింది. పెద్ద పెద్ద కంపెనీల మోటార్స్, ఓ ముప్పై మంది వర్కర్స్..." చూస్తుండగానే అదో పెద్ద సంస్థగా ఎదిగింది. వందలాది మంది కష్టమర్స్‌తో ఉమాశంకర్ బిజీ బిజీ... చెప్పలేనంత బిజీ...

భార్య తట్టి లేపటంతో కల చెదిరి మెలకువ వచ్చింది. రాత్రంతా కలతనిద్రలో కొట్టు మిట్టాడుతూనే ఉన్నాడు.

తెల్లవారగానే ఎదురింటి నుంచి దినపత్రిక తెచ్చుకుని చదవటం ఉమాశంకర్‌కి అలవాటు. జిల్లా ఎడిషన్ నాలుగో పేజీలో 'బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య' అన్న హెడ్డింగ్ చూడగానే గుండె ఆగినంత పనయింది ఉమాశంకర్‌కి.

ఆ ఆత్మహత్యకు తనే కారకుడు. డబ్బు చేతికందిందన్న ఖుషీతో రేపటి గురించి కలలు కంటున్నాడు. కానీ ఓ నిండు ప్రాణాన్ని తీసిన హంతకుడు తను. అతని పిల్లల్ని అనాధల్ని చేసి ఆ కుటుంబాన్ని బజారుపాలు చేసిన కిరాతకుడు తను. పోయిన డబ్బు కోసం ఎన్ని అవస్థలు పడ్డారో ? ఎంత వేదన అనుభవించారో?

మనస్సంతా పిండేసినట్లయింది ఉమాశంకర్‌కి. అతని కళ్లు ఆత్రంగా ఆ వార్తని చదవసాగాయి.

"కడుపు నొప్పి తాళలేక ఓ బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. గాంధీనగర్ బ్రాంచీలో పని చేస్తున్న ఆ ఉద్యోగి విపరీతమైన కడుపు నొప్పిని భరించలేక ఇంట్లో ఫ్యాన్‌కి ఉరి వేసుకుని తుది శ్వాస వదిలాడు".

హమ్మయ్య!

ఆ ఆత్మహత్య తనకి సంబంధించినది కాదు. అయినప్పటికీ ఆ వార్త ప్రభావం అతని మనసు నుండి చెరిగిపోలేదు. ఆలోచనలు అటువైపుగా మళ్ళాయి.

నిజమే ! క్యాషియర్ కుటుంబం ఎన్ని అవస్థలు పడుతోందో ? బ్యాంకులో అతన్ని సస్పెండ్ చేశారేమో? లేదా జీతం రికవరీ చేస్తారో ? భార్య ఒంటి మీద నగ తాకట్టు పెట్టి బ్యాంకుకి చెల్లించి ఉంటాడేమో? సెన్సిటివ్ అయితే ఏ అఘాయిత్యానికో పాలుబడితే ఆ పాపం తనని చుట్టుకోదూ ? ఆ కుటుంబం పరిస్థితి ఏమిటి ? ఎంత వేదన అనుభవిస్తున్నారో? ఎంత కలత పడుతున్నారో?

ఇక ఆలోచించలేకపోయాడు ఉమాశంకర్.

బీరువా తెరిచి లోపల దాచిన సొమ్ము వైపు నిర్వేదంగా చూశాడు.

రేపటి తన భవిష్యత్ ప్రణాళికకు ప్రాణవాయువులా కనిపించిన నోట్ల కట్టలు ఇప్పుడు పాపిష్టి డబ్బులా, పాముల్లా, తేళ్లలా కనిపించసాగాయి. నీకిది భావ్యంగా ఉందా? అని తనని నిలదీసి అడుగుతున్నట్లనిపించాయి. ఈ సంఘర్షణ నుండి బయటపడటమెలా? తన రెక్కల కష్టం తనకి చాలు. అందులో సంతోషం ఉంది. సంతృప్తి ఉంది.

కాసేపటికి ఓ స్థిర నిర్ణయానికొచ్చాడు.

స్నానపానాదులు ముగించుకుని బీరువాలో క్యాష్‌ని ప్యాంటు జేబుల్లో పెట్టి బయటకు నడిచాడు.

బ్యాంక్‌లోకి చేరిన తరువాత క్యాషియర్ వైపు పరిశీలనగా చూశాడు ఉమాశంకర్.

అతను పక్కనున్న వాళ్లతో జోకులేస్తూ ఉల్లాసంగా కనిపించాడు. అతన్ని కలిసి జరిగిన సంగతి వివరించి ముప్పై ఆరు వేల రూపాయల్ని అతనికి అందించాడు. బ్యాంక్ సిబ్బంది అంతా ఉమాశంకర్‌ని అభినందించారు. క్యాషియర్ థ్యాంక్స్ చెప్పి కూల్ డ్రింక్స్ ఆఫర్ చేశాడు.

తను వచ్చేస్తున్న సమయంలో మళ్లీ మరోసారి థ్యాంక్స్ చెప్పాడు క్యాషియర్. గుండె బరువు దిగిపోయినట్లనిపించింది ఉమాశంకర్‌కి. ఇప్పుడు సంతృప్తిగా ఉంది. బ్యాంకు నుండి బయటకు వచ్చేస్తున్న సమయంలో అటెండర్ చిన్నగా పిలవటంతో ఆగాడు.

"ఏవయ్యా నువ్వెంత అమాయకుడివయ్యా? క్యాషియర్ ఎవరనుకుంటున్నావు? మినిస్టర్‌గారి బావమరిది. ఆళ్లకి డబ్బుకి కొదవ లేదు. ఉబుసుపోక ఉద్యోగం చేస్తున్నాడు. ఆ రోజు క్యాష్ షార్టేజ్ వస్తే ఎవరికో ఫోన్ చేసి క్షణంలో క్యాష్ రప్పించి కలిపేశాడు. దాని గురించి రవ్వంత కూడా బాధపడలేదు. నువ్వు అయిదు రూపాయల కూల్ డ్రింక్‌తో సంతృప్తి పడిపోయావు. సర్లే వెళ్ళెళ్ళు..."

అటెండర్ మాటలకి అవాక్కయ్యాడు ఉమాశంకర్.

'టోకెన్ నెంబర్ థర్టీన్' మేలు చేస్తుందో, కీడు చేస్తుందో గానీ ఈ సంఘటన గుర్తొచ్చినప్పుడల్లా తన వరకు తాను నిజాయితీగా ఉన్నాననుకుంటూ, తృప్తిగా ఊపిరి పీలుస్తాడు.

❖

వారసుల జోరు

డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి

"అబ్బబ్బ! ఈ వారసత్వాలతో చస్తున్నామే...." అంది లలిత ఇంట్లోకి అడుగుపెడ్తూ. దాని కంఠస్వరం కొంచెం ఘాటుగానే ధ్వనించింది.

"ఏమైందే? వారసత్వాలు అంటున్నావు. ఏమొచ్చింది"... అడిగాన్నేను ప్రశాంతంగా.

"నీకేం ప్రశాంతంగా అడుగుతున్నావు. నాకు మాత్రం మహా చిరాకేస్తున్నది." అంది లలిత విసురుగా సోఫాలో కూర్చుంటూ...

"అసలు వారసత్వమేంటి... దాంతో నీకొచ్చిన చిక్కేంటి? కాస్త చెప్పవే. తర్వాత నీ కోపం చూపుదువుగాని" అన్నాన్నేను.

"నువ్వే చెప్పు... ఇంతకు ముందు వాళ్ళ తండ్రోభర్తో ఎవరో చనిపోతే వారసులుగా వాళ్ళ పిల్లలు భార్యలు రాజకీయాల్లోకి, పదవుల్లోకి వచ్చేవాళ్ళు. కాని ఇప్పుడట్లా కాదు. ఏకంగా భార్యాభర్తలు, తండ్రీకొడుకులు మేనమామ, మేనల్లుళ్ళు, అన్నదమ్ములు ఎలక్షన్లో నిలబడ్తున్నారు. గెల్చి పదవులనాశిస్తున్నారు. ఈ వారసత్వాలనేవి జీవించివుండగానే సంక్రమిస్తున్నాయి. అంతేగాదు నా తండ్రికి మంత్రిపదవి ఇయ్యంది నేను మంత్రిగా పదవీ ప్రమాణం చేయనని భీష్మిస్తున్నారు కూడా. భార్య కూడా తన భర్తకు ఏమైన పదవి ఇయ్యందే నేను అన్నపానాదులు ముట్టనంటుంది. ఎలక్షన్లో నిలబడకముందే అతనికి వారసునిగా మంత్రి పదవులనాకాంక్షిస్తున్నారు. ఏదో ఆటల్లో, క్రీడల్లో వారసత్వంగా వాళ్ళ పిల్లలు వచ్చారంటె సంతోషించాం. ఏదో జీన్సుల్లో వున్న వారసత్వ లక్షణంగా బాగా ఆడే చాన్స్‌లుంటాయని అనిపించింది. కాని ఏకంగా ఇన్ని రంగాల్లో ఈ వారసత్వ లక్షణాలు ప్రవేశిస్తుంటె భయమేస్తున్నదే సుశీ!" అంది లలిత. నేను నవ్వాను.

"అయినా అంత భయం దేనికే. సరే! ఇంకా ఏ రంగాల్లో వారసత్వం ప్రవేశించిందో చెప్పు? సినిమా రంగాన్ని వదిలేశావు..." చిరునవ్వు నవ్వాన్నేను.

"అదే... దానికే వస్తున్నాన్నేను. తండ్రి తర్వాత కొడుకు రంగంలో ప్రవేశించి హీరో కావటం ఏదో కొంత బాగానే వుంది. పాపం టాలెంట్ పుణికిపుచ్చుకొని రాణిస్తున్నాడనుకుంటాం. కాని తండ్రి కొడుకులు తలా ఓ సినిమాలో నటిస్తున్నారు. ఒకొకసారి తండ్రి, ఇద్దరు ముగ్గురు కొడుకులు అంటె మొత్తం ఫ్యామిలీ నటిస్తున్నారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్నట్లుగా ఓ నటుడు ఉత్తమనటుడిగా అవార్డు వస్తే, ఈ అవార్డు నాది కాదు నా తండ్రిది అంటాడు పితృభక్తిని ప్రదర్శిస్తూ. మనకు ఈ తండ్రికొడుకుల అనుబంధం చూసి నవ్వాలో ఏడ్వాలో తెలియదు!" అంటూ లలిత భుజాలెగిరేసింది.

"నువ్వనేది నిజమేనా! ఈ మధ్య మరీ రాజకీయాల్లోగాని, సినిమా రంగంలో గాని ఈ వారసులు ప్రవేశాలు జోరుకొట్టించేస్తున్నాయి. పార్టీ పగ్గాలు చేతిలో పట్టుకుని రాజకీయ నాయకులు, ప్రొడక్షన్ డిస్ట్రిబ్యూషన్లు చేతిలో వుంచుకొని సినిమాల వాళ్ళు మనల్ని మన అభిరుచుల్ని నియంత్రించేస్తున్నారనుకో. టాలెంటును అభిమానించే చాన్సే ఇయ్యటం లేదు. కార్బన్ కాపీల్లాగా తరతరాల నటులను చూడలేక ఛస్తున్నాం! అన్ని ప్రాంతాల్లో అన్ని భాషల్లో అదే జరుగుతున్నది. ఇష్టముంటే వీళ్ళని చూడండి... లేకపోతే లేదు అన్నట్లుగా వుంది వాళ్ళ వ్యవహారం!"

"ఏమోనే.. పూర్వం ఒక డాక్టరుంటె అతని కొడుకో, కూతురో డాక్టర్ని అవ్వాలని ఉవ్విళ్ళూరటం వుండేది. కొందరది సాధించేవాళ్ళు. అదే విధంగా లాయర్ల పిల్లలు లాయర్లయి వృత్తిని కొనసాగించటం వుండేది. కాని ఈ కంప్యూటరు విద్యలు వచ్చిన తర్వాత, అమెరికా పోవాలనే మోజులు పెరిగిన తర్వాత ఈ వారసత్వపు విద్యలు తగ్గిపోయాయనుకుంటాను. కాని రాజకీయాలు, సినిమాలు ఈ రెండు రంగాల్లో కన్పిస్తున్న వారసత్వపు జోరులు చూస్తుంటే మాత్రం...." లలిత ముగించకుండా నా వైపు చూస్తుండిపోయింది.

"పెద్దలేది చేస్తే పిల్లలది చేయాలని మనకో రివాజు వుంది కద. అందుకేనేమో ఈ వారసత్వం జోరు ఎక్కువగా వుంది. అంతేకాదే లల్లీ! ఎక్కడైతే అధికారం-కీర్తి-డబ్బు వుంటుందో అక్కడ తమ పీఠాలను వదలకుండా సులభమార్గంలో వాటిని తమ పిల్లలకందిస్తున్నారు పెద్దలు. అంతే! అధికారం - కీర్తి - డబ్బు వున్నచోట్లనే ఈ వారసత్వపు జోరులు సాగుతున్నాయి. ఆ వారసత్వాలను ప్రజలమీద రుద్దుతున్నారు. మనకిష్టంవున్నా లేకున్నా భరించాల్సిందే!" అన్నాన్నేను ఏం చేసేది లేదన్న నిస్పృహతో.

"కాదే! టాలెంట్ వుందా లేదా? ముఖం, బావుందా లేదా, భావ వ్యక్తీకరణలున్నాయా లేదా అని కాస్తంతయినా ఆలోచించాలా లేదా చెప్పు!" అంది లలిత ఆవేశంగా.

"ముక్కూ మొహం, హావభావాలు బాగా లేకపోతే ఇప్పుడు ప్లాస్టిక్ సర్జరీ ఒకటి వచ్చింది గద! దాంతో అన్ని లోపాలు సవరించుకుంటారు. డాన్స్‌లు ఎగరడాలు నేర్చుకుంటె చాలు అభినయం అదే వచ్చేస్తుంది.. భరించేవాళ్ళం వున్నాం కద మనం!" అన్నాన్నేను చిరునవ్వుతో.

"అసలు రాజకీయాలుగాని, నటనలుగాని వ్యాపారంగా మారాయి. వ్యాపారంలోనూ అంతేగదా! వారసత్వ సంప్రదాయమే వుంటుంది. ఇక ఈ వ్యాపారంలో లాభాల దృష్టేగాని ఒక మంచిపని, ఒక మంచి కళాసృష్టి గాని జరగాలనే ధోరణి ఎక్కడుంటుంది?" అంది లలిత.

"లల్లీ ఈ వారసుల జోరు చూస్తుంటె దీనికి మూలాలు నాకు మన కులవ్యవస్థలో ఉన్నాయనిపిస్తోంది. తండ్రి ఏ వృత్తిని చేస్తే కొడుకు అదే వృత్తిని అనుసరిస్తాడు. తరతరాల ఒక వృత్తిని అనుసరించటం వల్లనే కదా కులవ్యవస్థ ఏర్పడింది! ఆ మనోప్రవృత్తి వల్లనే ఈ వారసులు తయారవుతున్నారనిపిస్తుంది లల్లీ! మనస్తత్వశాస్త్రం ప్రకారం ఆలోచిస్తే అదే కారణం కనిపిస్తుందే నాకు" అన్నాన్నేను సాలోచనగా.

పరివర్తన

మేకల మదన్‌మోహన్‌రావు

పార్వతీపురం ప్రజల సుఖసంతోషాలకు కొదవలేదు. పాడిపంటలు పుష్కలంగా వున్నాయి. కానీ ఒక్కటే సమస్య వుంది. అదే దొంగల బెడద. ఐదుగురు దొంగలు రాజ్యమంతా తిరుగుతూ కంటికి కనిపించిన విలువైన సంపదంతా సొంతం చేసుకునేవారు.

అదే రాజ్యంలో ఓ పేదరాసి పెద్దమ్మ వుండేది. ఆకలితో వచ్చే బాటసారులకు కడుపు నిండా కమ్మని భోజనం పెట్టేది. అందుకు బదులుగా వాళ్ళు కూడా తమ శక్తి కొద్దీ తృణమో పణమో ముట్టచెప్పేవారు.

అలా వుండగా ఒకనాడు ఐదుగురు దొంగలు ఆ ముసలమ్మ ఇంటికి వచ్చారు. వచ్చీ రావటంతోనే తలుపులన్నీ లోపలనుంచి మూసేసి, ఆమెను బంధించారు. విలువయిన వస్తువులు, డబ్బు కోసం ఇల్లంతా వెతికారు. కాని వాళ్ళకు అలాంటివేమీ దొరకలేదు. వంటింట్లో మాత్రం జాడీల నిండా పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, పచ్చళ్ళు సమృద్ధిగా కనిపించాయి. వాళ్ళకు విలువయిన వస్తువులేమీ దొరక్కపోవటంతోపాటు, బాగా ఆకలిగా వుండటం వల్ల ఆమెను మంచి విందు భోజనం పెట్టమని శాసించారు. 'అలాగే' అంటూ ఆమె వారికి పసందయిన విందు భోజనం తయారు చేసి, వడ్డించింది.

కడుపునిండా తిన్నాక వాళ్లకు ఆమె మీద జాలి కలిగింది. ఆమె కష్టానికి ప్రతిఫలంగా డబ్బు ఇవ్వబోయారు. కానీ ఆమె "మీది అక్రమంగా సంపాదించిన సొమ్ము కాబట్టి నేను తీసుకోను" అంటూ తిరస్కరించింది.

"తీసుకోక తప్పదు" అంటూ వాళ్ళు పట్టుబట్టారు.

ఆమె కొంచెం సేపు ఆలోచించి, "నాకు మీ డబ్బు వద్దు. కానీ ఇంట్లో కట్టెలు లేవు. అడవిలో కొట్టుకువచ్చి ఇవ్వండి" అని అడిగింది.

ఐదుగురు దొంగలూ మరునాడు వేకువఝామునే లేచి దగ్గరలోని అడవికి వెళ్లారు. కట్టెలు కొట్టి మోపులు కట్టి ముసలమ్మ ఇంటికి చేరవేసే సరికి చీకటి పడింది.

బాగా అలసిపోయారేమో వాళ్ళు ఆమె పెట్టిన కమ్మటి భోజనం తిని, ఒళ్ళు తెలియకుండా నిద్రపోయారు. మరునాటి ఉదయాన్నే వాళ్ళు నిద్రలేవగానే ... వాళ్ళు తెచ్చిన కట్టెలకు, తాను వాళ్ళకు పెట్టిన భోజనానికి లెక్కగట్టి, తాను ఇవ్వవలసిన మొత్తాన్ని తిరిగి ఇచ్చేసింది పెద్దమ్మ.

ఆమె నిజాయితీకే దొంగలు ఆశ్చర్యపోయి, "మాకు కష్టం విలువ ఏమిటో అర్థమయింది. ఇకమీదట మేం నిజాయితీగా, కష్టపడి సంపాదించుకోవాలనుకుంటున్నాం" అన్నారు ముక్త కంఠంతో.

వాళ్ళ మాటలు, వాళ్ళలో కలిగిన హృదయ పరివర్తన ఆ ముసలమ్మకు ఎంతో సంతోషం కలిగించాయి. ఆపై ఆ ఐదుగురు దొంగలు కూడా నిజాయితీగా జీవించారు. దాంతో ఆ రాజ్యానికి పట్టిన దొంగల బెడద తొలగిపోయింది.



చిన్నారి చిత్రకారులు

నేస్తాలూ! ఈ వారం చిన్నారి చిత్రకారులు ఎవరనుకుంటున్నారు?! బధిర (మూగ, చెవిటి) విద్యార్థులు. ఎంత చక్కటి బొమ్మలు వేశారో చూడండి. రంగుల్లో మరింత అద్భుతంగా వున్నాయి. మరి వారందరికీ మా, మీ తరపున అభినందనలు తెలియచేద్దామా.



మదమంచి శ్రీకాంత్, 2వ తరగతి, ఎస్ఎన్ఆర్ఎ బధిరుల పాఠశాల, నాగులపాలెం, ప్రకాశం.



జొన్నలగడ్డ అనూష, 2వ తరగతి, ఎస్ఎన్ఆర్ఎ బధిరుల పాఠశాల, నాగులపాలెం, ప్రకాశం.



తుమ్మా జగదీష్, 2వ తరగతి, ఎస్ఎన్ఆర్ఎ బధిరుల పాఠశాల, నాగులపాలెం, ప్రకాశం.

వీరి వీరి గుమ్మడిపండు...
వీరి పేరేమి?

హేయ్! ఈ వారం మీ ముందుకు వచ్చినవారెవరో ఈపాటికి మీకు తెలిసే వుంటుంది. ఆ తాత పేరేంటో కార్డుమీద రాసి మాకు పంపితే మీ పేరు, తరగతి, ఊరు ప్రచురిస్తాం. మా చిరునామా: వీరివీరి గుమ్మడిపండు వీరిపేరేమి? బాలనేస్తాలు, ప్రజాశక్తి స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

సరైన సమాధానాలు రాసినవారు

ఎస్.అజ్మత్అలీ. 10వ తరగతి, ఎస్కె అష్రాఫ్ అలీ, 8వ తరగతి, ఎస్కె నస్రత్ పర్వీన్, 6వ తరగతి, టేకులపల్లి. కె.శ్రీఅనూహ్య, 6వ తరగతి, గుంటూరు. బి.అఖిల్, 3వ తరగతి, రావినూతల. ఎస్.తరుణేంద్ర, 4వ తరగతి, విజయనగరం. సిహెచ్ చిత్రాంజలి, 5వ తరగతి, కాకినాడ. ఎ.సాహిత్య లోలిత, 3వ తరగతి, పాలకొల్లు. పి.కమలప్రియ, 8వ తరగతి, సీతానగరం. బి.శ్రీహరి, శ్రీకాకుళం.బి.సృజన, 7వ తరగతి, గీతాంజలి హైస్కూల్, హైదరాబాదు. కె.చరిత, 5వ తరగతి, సెయింట్ పాయిస్ గరల్స్ హైస్కూల్, హైదరాబాదు. పి.వెంకటేశ్వర్లు, 10వ తరగతి, అశోక్‌నగర్, హైదరాబాదు. ఐ. వసుంధర, 6వ తరగతి, అప్పికట్ల, గుంటూరు. ❄

గతవారపు జవాబు:
లక్ష్మీసెహగల్

వి'చిత్రం'



నేస్తాలూ.. ఇవాళ విచిత్రంల్ నలుగురు పెద్దమనుషుల వచ్చారు. చూశారుగా నలుగురూ నాలుగు రకా భావాలన వ్యక్తీకరిస్తున్నారుకదూ. వా నోరు చూడండి. పెన్సిల్‌తో ఒక చక్కటి గీత గీసినట్ వుంది. ఇంతకీ ఈ నలుగురిలో ఎవరి నోర పెద్దగా వుందంటారు పరిశీలనగా చూసే చెప్పండి. తొందరేంలేదు నరే. అడుగున జవాబ ఇచ్చాం. చదివి మీర అనుకున్నది మేం చెప్పినది ఒకటేనేమో సరిచూసుకోండి. ❄

జవాబు

అందరి నోళ్లూ ఒకే సైజులో వున్నాయి. కావాలంటే స్కేలుతో కొలిచి చూసుకోండి.

ఎత్తులోని రహస్యం ఏంటబ్బా!

హలో నేస్తాలూ! నన్ను ప్రశ్నల మామయ్య అంటారు. ఇవాళ మిమ్మల్ని ఒక ప్రశ్న వేద్దామనుకుంటున్నా. సరిగ్గా సమాధానం చెప్పాలి. మరి రెడీనా! **అది నేను బాగా బుజ్జిగా వున్నప్పటి సంగతి. అప్పుడు నేను కూర్చున్నప్పుడు కూడా నాన్నకంటే ఎత్తుగా వుండేవాణ్ణి. ఇదెలా సాధ్యం?** బాగా ఆలోచించుకుని సమాధానం చెప్పండి. లేకపోతే మీరు ఓడిపోతారు.

జవాబు

ఏంటి? ఇంకా తెలీలేదా? చెప్పేస్తున్నా. నేను చిన్నగా వున్నప్పుడు నాన్న నన్ను భుజాల మీద ఎక్కించుకుని తీసుకెళ్లేవాడు. అందుకని కూర్చున్నప్పుడు కూడా ఆయనకంటే నేను ఎత్తుగా కనిపించేవాణ్ణి.

తేడాలు కనుక్కోండి

A

B



చిన్నారులూ! ఈ రెండు బొమ్మల్లోనూ 6 తేడాలున్నాయి. మరి కనిపెట్టండి చూద్దాం.

ఈ వారం పోటీ 'చిత్రలేఖనం'

హేయ్ నేస్తాలూ... చిన్నారిలో వారం వారం పోటీలు పెట్టి బహుమతులు ఇస్తున్నాంకదా. అందులో భాగంగానే ఈ వారం చిత్రలేఖనంలో పోటీ పెడుతున్నాం. పదవ తరగతిలోపు చిన్నారులందరూ పాల్గొనవచ్చు. తెల్లకాగితంమీద మీరు వేసిన బొమ్మ కింద మీ స్కూలు [illegible]గారి సంతకం చేయించి, స్టాంపు వేయించి మాకు పంపాలి. చక్కటి బొమ్మలు వేసిన ఇద్దరిని విజేతలుగా ప్రకటిస్తాం. వారికే ప్రథమ (రూ.100), ద్వితీయ (రూ.50) బహుమతులు పంపిస్తాం. మీ బొమ్మలు పంపవలసిన చిరునామా: చిత్రలేఖనం పోటీకి, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

క్రిస్టమస్ గ్రీటింగ్

హాయ్! డిసెంబర్ వచ్చేసింది కదా. ఈ నెలలో మీరు దేనికోసం ఎదురుచూస్తారో మాకు తెలుసులే. క్రిస్టమస్ సెలవుల కోసమేనా! మరి మీ స్నేహితులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు చెప్తూ గ్రీటింగ్ కార్డులు పంపాలనుకోవడంలేదా! అనుకుంటున్నారా? అయితే ఇవాళ మనం క్రిస్టమస్ గ్రీటింగ్ కార్డు తయారుచేయడం ఎలాగో తెలుసుకుందామే!



ఏమేం కావాలంటే... మందపాటి చార్టు, గమ్, స్కెచ్‌పెన్నులు, కత్తెర.

ఎలా చెయ్యాలంటే...

ముందు మీరు ఎంత సైజు గ్రీటింగ్ తయారుచేయాలనుకుంటున్నారో నిర్ణయించుకోండి. అంతకు రెండింతల చార్టు కత్తిరించుకోండి. దాన్ని మధ్యకు మడవండి. ఇప్పుడు ముందుగా ఒకటవ బొమ్మలో చూపించినట్టుగా సైజులవారీగా త్రిభుజాకారాలు కత్తిరించుకోండి. తర్వాత ఒక నక్షత్రం, ఒక దీర్ఘచతురస్రం కత్తిరించుకుని పక్కన పెట్టుకోండి.

ఇప్పుడు అసలు పని మొదలవుతుంది. ముందుగా కార్డు పై భాగంలో నక్షత్రం, కింది భాగంలో చెట్టు మొదలు (దీర్ఘచతురస్రం) అతికించాలి. తర్వాత నక్షత్రం కింద అన్నిటికంటే చిన్న త్రిభుజాన్ని అతకించాలి. తర్వాత ఈ త్రిభుజం మీదగా వచ్చేట్టు దానికంటే కొంచెం పెద్ద త్రిభుజాన్ని అంటించాలి. ఇలా త్రిభుజాలన్నీ అంటిస్తే చాలు. క్రిస్టమస్ గ్రీటింగ్ కార్డు రెడీ. ఎంచక్కా కవర్‌లోపెట్టి మీ స్నేహితులకు ఇచ్చి క్రిస్టమస్ శుభాకాంక్షలు చెప్పొచ్చు. మరి చేస్తారుగా.

ఇంగ్లీషు పజిల్-17 జవాబు

ARABICA	[illegible]	[illegible]	MILK
AROMATIC	CREAM	[illegible]	MILL
BEAN	CUP	[illegible]	CHOCOLATE
BLACK	[illegible]	[illegible]	POT
BREW	[illegible]	HOUSE	SHOP
CAFFEINE	ESPRESSO	ICED	SHOTS
CAKE	FRENCH PRESS	IRISH	SIP
[illegible]	FRENCH ROAST	JAVA	SMOOTH
CAPPUCCINO	FROTH	JOE	STIMULANT
[illegible]	FULL	KONA	SUGAR
COLOMBIA	[illegible]	LATTE	TASTE
COSTA RICA			TREE

రేడియో మంద్రంగా సంగీతం వినిపిస్తోంది.

ఎమ్మెస్ సుబ్బలక్ష్మి గొంతులోంచి జాలువారిన కీర్తనలు అలలు అలలుగా గాలిలో తేలి, వీనుల విందు చేస్తున్నాయి. టెలివిజన్‌లు, సి.డి. ప్లేయర్‌లు పెరిగిపోయిన పరిస్థితుల్లోనూ ఆ పాత రేడియో ఆ ఇంట్లో ఎప్పుడూ మోగుతూనే ఉంటుంది.

డా॥ ఖాద్రి వాలు కుర్చీలో కూర్చున్నారు.

నిశ్శబ్ద సంగీతం

పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మ

ఆదివారం కావడంతో లభించిన విశ్రాంతి ఎంతో సంతృప్తిగా ఉంది. తమిళనాడు డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ సంస్థ సంచాలకులుగా పని చేస్తుండటంతో తీరిక దొరకడం అరుదు. మధ్యాహ్నం కలిసి భోజనం చేయడం కూడా నెలకో రెండు నెలలకో సాధ్యం అవుతుంది. ఎప్పుడు ఏ ఆదివారం సెలవు రోజు ఇంటిలో ఉండే అదృష్టం కలిగితే,టేప్ రికార్డర్ పెట్టుకొని పాటలు వింటుంటారు. పూర్వ కాలంలో కొనుక్కున్న పెద్దసైజు రేడియోలో వచ్చే భక్తి సంగీతం,మధురగీతాలు వింటుంటారు.

వంట గదిలో రషీదా పనులు చేస్తోంది.

డా॥ ఖాద్రికి ఇష్టమైన వంటకాలు చేయడం ఆమెకు చాలా ఇష్టమైన విషయం భర్తతో కలిసి కబుర్లు చెబుతూ భోజనం చేయడం మరీ ఇష్టం కలిగించే విషయం.

సుబ్బలక్ష్మి కీర్తనలు ఆగిపోయాయి.

రేడియో కట్టేయాలనుకున్న సమయంలో ముద్దుల కూతురు ఫామిదా గుర్తుకు వచ్చింది.

ఒక్కసారి మనసు విచలితమైంది.

"ఏమేవ్! పామిదా ఏమి చేస్తోంది ?" డా॥ ఖాద్రి భార్య వైపు తిరిగి అడిగాడు.

వంట గదిలో రషీదా ఉలిక్కిపడింది.

పనిమనిషికి పనిని అప్పగించి హాలులోకి వచ్చింది.

పక్క రూములో నాలుగేళ్ల పామిదా మంచంపైన పడుకుని చక్రాల్లాంటి కళ్లు తిప్పుతూ చూస్తోంది. "ఇదుగోండి ! ఇక్కడే ఉంది" అంది

ఖాద్రి హాల్లోంచి గదిలోకి వచ్చి మంచంపై పడుకున్న కూతుర్ని ఎత్తుకుని భుజంపై వేసుకున్నాడు.

మాటా పలుకూ లేకుండా ఫామిదా తండ్రిని కరుచుకు పోయింది.

"పామిదా ! నువ్వంటే నాన్నగారికి ఎంత ప్రేమో ?" అంది తల్లి రషీదా. తల్లి మాటలు అర్థమయ్యాయో లేదో తెలియదు కాని చిన్నగా నవ్వింది.

" మీరు పాపని ఆడిస్తూ ఉండండి. వంట పని పూర్తి చేస్తాను!" వంట గదిలోకి వెళ్ళింది.

డా॥ ఖాద్రి మాటా పలుకూ లేని కూతుర్ని జాలిగా చూస్తూ ఉండిపోయాడు. లేక లేక కలిగిన సంతానం. ఇంటికి మహాలక్ష్మిగా భావించారు. పుట్టిన వెంటనే అందరు పిల్లలు ఏడుస్తారు. కాని ఫామిదా ఏడవలేదు. మంత్రసాని ఏడిపించే ప్రయత్నం చేస్తే ఆమెగొంతు నుంచి అదోలాంటి ధ్వని మాత్రం వచ్చింది.

ఆ తర్వాత మరి ఆ పాప ఎప్పుడు మాట్లాడలేదు. ఆమెకు మాటలు నేర్పించడానికి ఎంత ప్రయత్నించినప్పటికీ కుదరలేదు. ఎందుకంటే ఎదుటి వారి మాటలు కూడా ఆమెకు వినిపించడం లేదని గుర్తించారు. తమ కుమార్తె మాట్లడలేదు, వినలేదు అని తెలుసుకుని దంపతులు గొల్లుమన్నారు.

వైద్య రంగంలో నిష్ణాతులయిన వైద్యులందరికీ కూతుర్ని చూపించారు. పరీక్షించిన వారందరూ పెదవి విరిచేశారు.

"డౌన్ సిండ్రోమ్" అనే అరుదైన రుగ్మతకు ఆమె గురైందని వైద్యులు ధృవీకరించారు. ఆమెకు మాట రావడం అతికష్టమని బదిరురాలుగా జీవితాన్ని వెళ్లదీయాలని చెప్పారు.

వైద్యుల మాటలు విని ఖాద్రి దంపతులు కుమిలిపోయారు. పిల్లలు లేరని చాలా సంవత్సరాలు బాధ పడిన తమకు ఎన్నో ఏళ్లకు పుట్టిన బాలిక ఈ విధంగా అయిపోవడం బాధ కలిగించింది.

ఆమెకు ఫామిదా అని పేరు పెట్టారు

* * *

ఖాద్రి కుటుంబంలో వారందరికీ సంగీతం పట్ల ఎంతో ఆసక్తి ఉండేది. ఫామిదా నాలుగేళ్ల వయస్సు నుంచి రేడియోలో వస్తున్న పాటలను వినడం, టీవీను పరిశీలించడం గమనించిన ఖాద్రి ఆమెను అందరిలాంటి బాలికగా రూపొందించాలని నిర్ణయించుకున్నాడు.

మనసులోంచి పెల్లుబుకుతున్న ఆ వేదనను మనసులోనూ అదిమిపట్టి తన ప్రయత్నాలను ప్రారంభించాడు. అతికష్టంపైన చిన్న చిన్న మాటలు నేర్పించాడు. నోరు తిరగకపోయినా అస్పష్టంగా పలికే మాటలు గుండెల్లో అమృతాన్ని పోసే విధంగా అనిపించేవి. అంతవరకు ఆమె సరిగా నడవలేకపోయేది. చక్రాల కుర్చీని తోడు ఇచ్చి నడిచేలా కృషి చేశాడు. క్రమ క్రమంగా ఆమెలో కదలిక మొదలైంది.

సంగీతం పట్ల ఫామిదా చూపిస్తున్న ఆసక్తిని గమనించి ఆమెకు ఫిజియో థెరఫీ, ఇప్పించారు. వైద్య రంగంలో ఉన్నత ఉద్యోగం చేయడం వల్ల ఎంతోమంది వైద్య నిపుణుతో ఖాద్రికి పరిచయం ఉండేది. ఆ పరిచయాలను పురస్కరించుకుని వైద్య ప్రముఖులంతా ఇంటికి వచ్చి ట్రీట్‌మెంటు ఇచ్చేవారు. ఫలితంగా ఆమె కొద్దో గొప్పో మాట్లాడేది. తల్లిదండ్రులు ఆమెను బాగా ప్రోత్సహించారు. ప్రతి చిన్న విషయాన్ని ఆమెకు వివరించేవారు. ఆత్మ విశ్వాసంతో ఆత్మ స్థయిర్యం పెంపొందించుకోవాలని నూరిపోసేవారు.

చెన్నయ్‌లో ఉన్న మానసిక వికలాంగుల పాఠశాల ఆపర్చునిటీలో ఫామిదాను చేర్పించారు. తనవంటి ఎంతోమంది పిల్లల వద్ద గడిపిన అనుభవం ఆమెకు ఎంతగానో ఉపకరించింది. ప్రాథమిక విద్యను పూర్తి చేయడంలో ఎంతో ఆసక్తిని చూపించింది. దీంతో ఇతర పిల్లలకన్నా భిన్నంగా మంచి ఫలితాలను సాధించింది.

ఆ తర్వాత ట్రిప్లికోన్‌లో ముర్తుజీవియా

హయ్యర్ సెకండరీ పాఠశాలలో చేరింది. అక్కడ కూడా ఇతర విద్యార్థుల కన్నా ఎంతో ప్రతిభను చూపించింది. సాధారణమైన చదువుతో బాటు కళారంగాలలో కృషి చేయాలని తల్లిదండ్రులు ఆమెను ప్రోత్సహించేవారు. దాంతో హయ్యర్ సెకండరీ స్కూల్లో చదువుతూనే భరతనాట్యం, కథక్, పెయింటింగ్, అథ్లెటిక్కులలో కూడా ఫామిదా శిక్షణ పొందింది. ఈ నాలుగు విద్యలు ఒకదానితో మరొకదానికి సంబంధం లేదు. అయినప్పటికీ అన్ని రంగాల్లో ప్రావీణ్యత సంపాదించాలన్న ధృడ సంకల్పం వల్ల నేర్చుకోవడంలో వెనుకంజ వేయలేదు.

ఆ తర్వాత ఆమె వెనక్కి తిరిగి చూడలేదు. చెన్నయి నగరంలో వివిధ పాఠశాలల్లో ఫామిదా నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఆమె చేస్తున్న నృత్యాలు చూసి ఎంతోమంది మెచ్చుకునేవారు. బధిర యువతి ఇంతటి ప్రతిభ కనబరచటం అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తేది.

భారత స్పోర్ట్స్‌లో కూడా ఆమె చేరింది.

పాఠశాలల విద్యార్థుల కోసం ఉన్న భారత్ స్పోర్ట్స్ అండ్ గైడ్సు ఫర్ స్పెషల్ చిల్డ్రన్‌లో ఆమె క్రియాశీలకమైన పాత్ర పోషించింది. వివిధ రకాల అంగవైకల్యం కలిగినవారి కోసం ప్రత్యేకంగా నేర్పేవారు. అందులో చేరిన వారందరికన్నా ఫామిదా మంచి పేరు సంపాదించుకుంది. ఆ గ్రూపులో ఉన్న వారందరితో ట్రెక్కింగ్ ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు ప్రకటించారు. చాలామంది ముందుకు రాలేదు. వచ్చిన కొద్దిమంది మగవాళ్లే. వారిలో ఫామిదా చేరింది. పాబ్‌మేరి కొండపైకి అందరితో కలసి ట్రెక్కింగ్ చేయడం ఎంతోమందిని ఆశ్చర్యంలో ముంచెత్తింది.

అథ్లెట్‌గానే కాక చిత్రకారిణిగా కూడా ఫామిదా తన ప్రతిభను చూపించి ఎన్నో బహుమతులను గెలుచుకుంది. 1997లో అమెరికాలో కాన్సాస్ సిటీలో జరిగిన గ్లోబెల్ సమావేశానికి ముఖ్య అతిథిగా రమ్మని ఆమెకు ఆహ్వానం అందింది. అక్కడ భారతీయ సంప్రదాయాలను మేళవిస్తూ చేసిన భరతనాట్యం ఎన్నో ప్రశంసలు పొందింది. 1998లో చెన్నయ్‌లో వికలాంగుల కోసం జరిపిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలో స్వర్ణపతకాన్ని సాధించింది. ఛండీఘర్‌లో జాతీయ స్థాయిలో జరిగిన వివిధ పోటీలకు ఫామిదా హాజరైంది. పరుగుపందెంలో బంగారు పతకం, స్పీడ్ నడకలో, షాట్‌పుట్‌లలో రజత పతకాలను గెలుచుకుంది. దాంతో అమెరికాలో జరిగిన స్పెషల్ ఒలింపిక్‌కు అర్హత సంపాదించింది. అక్కడ తన క్రీడా ప్రతిభను ప్రదర్శించి రజత పతకాన్ని కైవసం చేసుకుంది.

కూతురు సాధిస్తున్న ఒక్కొక్క విజయం ఆమె తల్లిదండ్రులకు ఎంతో ఆనందాన్ని కలిగించేది. మాటలు సరిగారాని, సైగలతో చెప్పినవి మాత్రమే అర్థం చేసుకుని ఇన్ని విజయాలు సాధిస్తున్న తమ కుమార్తె ప్రగతిని చూసి డాక్టర్ ఖాద్రి ఎంతో పొంగిపోయేవారు.

వాజ్‌పేయి, గిల్‌లతో ఫామిదా

ఫామిదా అన్ని క్రీడలతోపాటు చిత్రలేఖనంలో కూడా ప్రత్యేకంగా కృషి చేసింది. రకరకాల చిత్రాలు, రంగురంగుల రూపకల్పనలు ఆమె చేతుల ద్వారా తయారయ్యేవి. ప్రకృతి ప్రేమికురాలిగా ఆమె చిత్రాల్లో వాస్తవికత, జీవకళ ఎంతగానో ఉట్టిపడేవి.

ఢిల్లీలో నిర్వహించిన పోస్టల్ డిజైనింగ్ పోటీల్లో ఫామిదా పాల్గొంది. అక్కడ గీసిన చిత్రానికి జాతీయస్థాయిలో బంగారు పతకాన్ని సాధించి పెట్టింది. అప్పటి ప్రధాని వాజ్‌పేయి ఐ.పి.ఎస్ అధికారి కె.పి.ఎస్. గిల్‌ల నుంచి ప్రశంసాపత్రాలను పొందింది. ఈ గెలుపుతో చెక్ రిపబ్లిక్ రాజధాని ప్రేగ్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీలకు కూడా ఎంపికైంది. అక్కడ కాంస్యపతకాన్ని కైవసం చేసుకుంది.

వైకల్యం ఏ మాత్రం అడ్డురాకుండా ఆమె పట్టుదలతో చేసిన కృషి ఆమెకు ఎంతో గుర్తింపును తీసుకువచ్చాయి.

* * *

ఫామిదా కృషికి తగిన గుర్తింపు వచ్చింది.

ఏ స్కూల్లో తను చదువుకుందో ఆ స్కూల్లోనే ఉద్యోగం వచ్చింది.

ముర్తుజాబియా స్కూల్లో బధిర, మానసిక వికలాంగుల పాఠశాలలో శిక్షకురాలిగా ఉద్యోగ అవకాశం లభించింది.

సంస్థ నుంచి వచ్చిన లేఖను చూసుకుని పొంగిపోయింది. తన కృషికి తగిన గుర్తింపు లభించిందని ఆనందించింది. డాక్టర్ ఖాద్రి, రషీదా దంపతులు తమ కుమార్తె ఆమెకు నచ్చిన రంగంలో ఉద్యోగస్తురాలైనందుకు ఎంతో సంతోషపడ్డారు.

వినికిడిలేని, మాట్లాడలేని వైకల్యంతో బాధ పడుతూ అదే విధంగా ఉన్న బాలలకు విద్యాభ్యాసం చేయడం ఆమెకు గొప్ప సంతృప్తిని కలిగించింది. ఎదుటివారు చెప్పినది అర్థం చేసుకోవడం, స్నేహంగా మాట్లాడటం ఆమె చిన్న పిల్లలకు, మానసిక వైకల్యం కలిగిన పిల్లలందరికీ దగ్గర అయిపోయింది. వారి మనసుల్ని గెలుచుకుంది. సెలవు రోజు కూడా స్కూలుకు వెళ్లకుండా ఉండలేని పరిస్థితిలో పూర్తిగా అంకితం అయిపోయింది.

ఫామిదా విధి నిర్వహణ చూసి తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు కూడా ఎంతో ఆశ్చర్యపోయేవారు. ఆమె కృషికి గుర్తింపు లభించింది.

2001, డిసెంబర్ 3 వికలాంగ దినోత్సవం.

తమిళనాడు ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించింది. వికలాంగులను ఎంతోమందిని గుర్తించి సన్మానించింది. అధికారుల ప్రతిపాదనలు, సూచనల మేరకు ఫామిదా పేరు రాష్ట్ర ప్రభుత్వానికి చేరింది. ఉత్తమ ఉద్యోగినిగా గుర్తించారు.

ముఖ్యమంత్రి జయలలిత అవార్డు గ్రహీతలందరినీ సన్మానించారు. ఫామిదా ఇతర రంగాల్లో చేసిన కృషిని గుర్తించి మరింత అభినందించారు. అంగవైకల్యాన్ని లెక్కచేయకుండా విధి నిర్వహణ పట్ల అంకిత భావం ప్రదర్శించిన ఆమె చిత్తశుద్ధిని మెచ్చుకున్నారు. డౌన్ సిండ్రోమ్ వ్యాధిగ్రస్తురాలైనా, శారీరక అశక్తతను ఎదిరించి ఉత్తమసేవలు అందించడం అభినందనీయమని ప్రశంసించారు.

ముఖ్యమంత్రితో సన్మానం అందుకున్న విషయం తెలుసుకుని ఎంతోమంది ఫామిదాను మెచ్చుకున్నారు. కొంతమంది ఉత్తరాలు రాశారు. మరికొంతమంది ఫోన్లు చేశారు. అయితే ఫోన్లను రిసీవ్ చేసుకోవడానికి ఆమె చెవులు సహకరించలేదు.

ఎదురైన వారు చెప్పే అభినందనలకు తడబాటు మాటలతో కృతజ్ఞతలు చెప్పింది.

ఆ సమయంలోనే కేంద్ర ప్రభుత్వం నుంచి పిలుపు వచ్చింది.

2002 మార్చి...

అప్పటి భారత ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు పొందింది. అవార్డుతో ఢిల్లీ నుంచి చెన్నయ్ బయలుదేరింది.

వెళ్లడం సిబ్బందితో కలిసి వెళ్లింది. తిరిగి రావడం ఒంటరిగా వచ్చింది. ఇంటిలో సూట్‌కేసు పెట్టి తల్లి రషీదా వద్దకు వచ్చి అవార్డును చూపించింది.

కూతుర్ని దగ్గరికి తీసుకుని హత్తుకుంది.

మాటలు రాని కూతురు సాధించిన విజయాలు ఆమె కళ్లల్లో ఆనందబాష్పాలు కురిసేలా చేశాయి.

"ఏమండీ! ఫామిదా వచ్చిందండీ!" భర్తను పిలిచింది. డాక్టర్ ఖాద్రి లోపలి నుంచి వచ్చి తల్లీకూతుళ్లను చూసి తనూ వారి వద్దకు వచ్చాడు. "నీతో ఢిల్లీ నేను రావల్సిందే... కుదరలేదు.. ప్రయాణం బాగా జరిగిందా?" అడిగాడు.

ఆ మాటలు వినిపించని ఫామిదాకు అర్థం అయ్యాయి. చేతిలో ఉన్న అవార్డు కాగితాన్ని చూపించింది. అందుకుని వాలుకుర్చీలో జాలువారాడు.

ఉపరాష్ట్రపతి సంతకంతో ఉన్న కాగితాన్ని కూతురు ఫామిదాను మార్చి మార్చి చూశాడు. కళ్లల్లో ఎన్నో భావాలు కదలాడాయి. మాటలు మాత్రం బైటికి రాలేదు.

పక్కటేబుల్ పైన ఉన్న పెద్ద రేడియో వైపు చూపు సారించాడు. "రేడియో పెట్టేదా" రషీదా అడిగింది. అవునన్నట్లు ఖాద్రి తలాడించాడు.

"ఉండు నేను పెడతాను.." అన్నట్లు తల్లిదండ్రుల వైపు చూసి రేడియో ఆన్ చేసింది ఫామిదా.

రేడియోలో మంద్రంగా సంగీతం వినిపించింది. ఎమ్మెస్ సుబ్బలక్ష్మి గొంతులోంచి జాలువారిన కీర్తనలు అలలు అలలుగా గాలిలో తేలి, వీనుల విందు కలిగించాయి.

"ఏవిటే ఈ సీరియళ్ళూ...."

త్రినేత్రి

"ఏవిటే ఈ గోల...ఆ టీవీలలో అలా చూపిస్తారేవిటే..."

మా నానమ్మ అలా గోల పెట్టడం మామూలే...వేం అలా చూస్తూనే ఉండటమూ మామూలే.

కాకపోతే ఒక్కోసారి ఆవిడ అడిగే వాటికి నా దగ్గర సమాధానం దొరకదు.

అలా సమాధానం చెప్పలేని ప్రశ్న అడిగినప్పుడే మా నాయనమ్మ మీద నా అంచనా మారుతుంది.

ఏదోలే...పెద్దావిడ... అలా సణుగుతూ ఉంటుంది అనుకునే నాకు, ఆవిడేసే ప్రశ్నలతో నాయనమ్మమీద ఒకింత గౌరవం పెరుగుతుంది.

అమ్మయితే నానమ్మనే వాటిలో వేటినీ చెవినపెట్టదు. ఎంతయినా వారిద్దరిమధ్యా అత్తా-కోడళ్ళు అనే ఎడబంధం కదా! దాని చుట్టూ ఈ సమాజం పులిమిన భావాలున్నాయి కదా!!

సరిగ్గా నాయనమ్మ గొణుకుతున్న సమయానికే అత్తా కోడళ్ళకు సంబంధించిన కథతో అల్లిన వెయ్యిన్నూటపదకొండో ఎపిసోడ్ టీవీలో వస్తోంది.

అమ్మ టీవీ సీరియల్‌లోని ఆ రోజుటి భాగాన్ని తదేకంగా చూస్తోంది.

ఎంత పనున్నా ఆ సీరియల్ టైముకి అమ్మ టీవీ ముందుకి చేరిపోతుంది. ఆ సీరియల్లే చూస్తోంది.

ఈ టీవీ సీరియళ్ళు అమ్మలాంటివారికి అలవాటయ్యాక గడియారాల వంక చూడ్డం మానేశారనిపిస్తుంది. ఆ సీరియల్ వచ్చిందంటే టైవెంతయ్యిందో చెప్పేంతగా అలవాటయిపోయింది.

ఏ సీరియల్ వస్తే దానికి చెందిన టైమ్ వాచీ చూడకుండా ఠకీమని చెప్పేంత ఎక్స్‌పీరియన్స్ సంపాదించింది అమ్మ.

ఈ టయానికి వచ్చే సీరియల్‌నే నాయనమ్మ గొణుగుతున్నా అమ్మ వినపడనట్టు దీక్షగా చూస్తోంది.

నాకేమో తెగ విసుగ్గా వుంది. జీడిపాకం అని నాయనమ్మ చెబుతుందే అలాంటిదేనేమో ఇది. ఎందుకంటే జీడీలు, జీడిపాకాలు నాకూ, నా తరానికి తెలిసే అవకాశం చాలా తక్కువకదా!

వేలాది ఎపిసోడ్‌లుగా సాగదీసి సాగదీసి చూపడంలో చాలా సూక్ష్మాతిసూక్ష్మమైన కుటుంబ విషయాల్ని కూడా భూతద్దంలో...కాదుకాదు టెలీస్కోపులో చూపిస్తారేమో... నాకు తెగ విసుగ్గా వుంది. దానికంటే... ఆ సీరియల్‌ను సీరియస్‌గా చూస్తున్న మా అమ్మ మొహంలోని ఫీలింగ్స్‌నూ, ఆ సీరియల్‌నే అక్కడక్కడా చూస్తూ, విస్తుబోతూ సణిగే నాయనమ్మనూ గమనించడమే ఇంట్రెస్టింగ్‌గా వుంది.

ఏవిటే ఈ సీరియళ్ళూ...వాళ్ళ మొహం మండా... ఎంచేప్పూ అత్తలూ...అత్తలుచేసే కుట్రలేనా... ఇక అవి చూశాక ఏ కోడలన్నా అత్తున్న ఇంట్లో వుంటారుటే... వాళ్ళ మిడిమేలం కూలా... అంటోంది నాయనమ్మ.

ఒసేవ్...సునీతా ఏవిటే ఆ టీవీది కూస్తోంది... నీ మొగుడు నీతో కాపురం చేయకుండా చేస్తా అని ఏ అత్తన్నా కోడలితో అలా అంటుందటే... తన సణుగుడును టీవీలాగే సాగదీస్తోంది నాయనమ్మ.

సీరియల్ ఎపిసోడ్ అయిపోయినా నాయనమ్మ గొణుగుడు ఇంకొంచెం సాగుతూనే ఉంది.

నాన్న రావడమూ...గదిలోకి వెళ్ళడమూ...అమ్మా నాన్నా ఏదో గట్టిగా అనుకోవడమూ...రుసరుసలతో నాన్న పెరట్లోకి పోవడమూ...చూస్తుంటే...

మిట్టమధ్యాహ్న సమయాన అమ్మ చూసే "నా మొగుడు నా ఒక్కతికే" సీరియల్ ప్రభావం అనిపించకమానదు. ✤

"గ్రేడింగు-గ్రైండింగు"



రుక్మిణి

"బావోయ్ బావోయ్.. మళ్ళా మీకందరికీ గ్రేడింగులు ఇవ్వాల్నని చెంద్రబాబుగారు నిర్ణయించారటగద. అసలీ గ్రేడింగేంది బావా?" సోమయ్య ఆదరా బాదరా అరుచుకుంటూ వచ్చి స్టూలు మీద కూలబడ్డాడు. పచ్చబాబు వాని వంక జాలిగా చూసి మండి పడ్డాడు.

" పని-పని గ్రేడింగులురా బామ్మర్దీ.. గదికూడా తెలవకపోతే ఎట్ల బతుకుతవ్‌రా"! అని గాండ్రించిండు.

" అబ్బా! (సోమయ్య తత్తరపడ్డాడు) గదే బావా... మీరు అధికారంలో ఉన్నపుడు గివే గ్రేడింగులనీ.. సూచికలనీ, కంప్యూటర్లనీ నానా సర్కసు చేస్తిరి. ఎన్నిజేసినా చంకనాకి పడిపోయిరి. ప్రతిపక్షంలో కూలబడితిరి. మరి గిపుడు ప్రతిపక్షంలో ఉండి బోడి గ్రేడింగులు మీకు మీరే ఇచ్చుకుంటే మీకేం లాభం? జనాలకేం లాభం?"

పచ్చబాబు తలపట్టుకున్నాడు. మాటమాటకు ఓడిపోయినం.. ప్రతిపక్షం అని పాటలు పాడకు. జరిగిందేదో జరిగింది. ఇపుడీ రాష్ట్ర ప్రభుత్వం - కేంద్రంలోని యు.పి.ఎ రేపోమాపో తుస్సుమంటె! (రహస్యంగా) మరిక్కడ మళ్ళా మనదేగదా అధికారం. (సోమయ్య చెవి దగ్గిర మూతిపెట్టి-) మరి అధికారంలోనికి వచ్చింతర్వాత జిల్లాలు-మండలాల్లో మా నాయకుల శక్తి తెలుసుకుని వుండాలె. రేపు చటుక్కున అధికారంలోకి రాంగానే లటుక్కున వారి గ్రేడును బట్టి ఏ పదవుల్లోకి ఎవర్ని పెట్టాలో మా నాయకుడికి తెలుస్తుంది."

పచ్చబాబు ఆశగా చొంగలు కారుస్తూ చెపుతుండా... సోమయ్య ఒళ్లంతా భగభగ మండిపోయింది - ఇంకా దింపుడు కల్లం ఆశ- విచ్చలవిడి పాలనా.. అప్పులు.. ప్రజా వ్యతిరేకం పనులు చేస్తే ప్రజలు ఛీ కొట్టిరి - ఇంకా ప్రభుత్వం - పదవుల ఆశ... "సర్సెరె గాని బావా గీ గ్రేడింగుల మతలబు -జర వివరం చెప్పు. నాకు సమజ్ కావటంలేదు." అని అడిగాడు. పచ్చబాబు అట్టహాసంగా గాండ్రించాడు.

* * *

తె.దే. పార్టీ నాయకులకు ఈ కింది విషయాలను బట్టి ఎ,బి,సి గ్రేడులు ఇవ్వబడును.

1. తెలుగు దినపత్రికలో తమ ప్రాంతం నుండి పార్టీకి సంబంధించిన పత్రికా ప్రకటనలు విపరీతంగా గుప్పించి గ్రేడు కొట్టవచ్చును. ఆంగ్ల పత్రికలలో కూడా గుప్పించిన అదనపు మార్కులు (పార్టీ కార్యక్రమాలు జరిగినవా... లేదా అన్న అంశం అప్రస్తుతం - ఇంట్లో కూర్చుని విలేకరులకు ఫోను ద్వారానైనా తెలిపి, బతిమాలో, బామాలో, బెదిరించో ప్రకటనలు వేయించవలె)

దీనివలన పార్టీకి విపరీతమైన ప్రచారము లభించి ప్రతిష్ట పెరుగును.

2. ప్రస్తుత పాలక పార్టీ మీద నోరు చేసుకొనుట- చిన్నచిన్న గ్రూపు మీటింగులలో పాలకపార్టీ ఏంచేసినా విపరీతముగా విమర్శింపవలె!

(అక్కడ స్థానిక పాలక పార్టీవారు చేయునంతగా కాకుండా ఒకింత జాగ్రత్త పడవలె) దీని వలన పార్టీ పునాదులు మరింత లోతుగా ప్రజల హృదయాలలోనికి దిగిపోవును.

3. సర్వేలు-మీ ప్రాంత సమస్యలు-నిరుద్యోగులు, దళిత సమస్యలపై సర్వేలు చేసి (చేయించి) కేంద్ర కార్యాలయమునకు పంపవలె. (మిక్కిలి శ్రమపడకుండా ఇంటి దగ్గిరే కూలబడి లభించిన అంకెలు-శాతములు తీసినా ఫర్వాలేదు) రేపు ఓట్ల సర్వీసుకు ఇది ఉపకరించును.

4. విధిగా ప్రతిరోజూ ఒక్కపూట పార్టీ పని చేయవలె. అట్టి దానిని "దినచర్య డైరీ" రూపములో గంటలు నిమషాలతో సహా ఆ దినము చేసిన పనిని ఎక్కించి వారమునకోసారి కేంద్రమునకు పంపవలె. (ఒక చేతివాటం వ్రాయసగానిని పెట్టుకుని అప్పగించిన ఈ పని సులువుగానే జరుగును)

* * *

సోమయ్య పండ్లు కొరికాడు. "బావోయ్. ఇట్ల చెయ్యమంటే ఎవడు చెయ్యడు - పదవిలో వున్ననాడే చేయనివాడు-అది కాస్తంత ఊడిం తర్వాత..హవ్వ.. రోజూ పార్టీపని....హ హ్హ హ్హా. వీరు అధికారంలో ఉన్నప్పుడు నెంబర్ 1 అయిన ముఖ్యమంత్రిగారి గ్రేడింగ్ సూపర్ ఎ. మరి పార్టీ కుప్పకూలినపుడు.. ఓడిపోయినపుడు- వారి గ్రేడెంత.. రేటింగు ఎంత?!

పచ్చబాబు మిటుకూ మిటుకూ చూస్తూ వింటున్నాడు.

ఎయిడ్స్‌ను ఎదిరిద్దాం! చైతన్యంతో నివారిద్దాం!!

డా॥ నాగినేని భాస్కరరావు

మానవుడు అనాది నుంచి ఆకలి, అనారోగ్యాలతో పోరాడుతూనే వున్నాడు. కొన్ని జబ్బులు ఉదాహరణకు మధుమేహం, కుష్టు, క్షయ మొదలైనవి అనేక వేల సంవత్సరాల నుంచి మానవజాతిని పీడిస్తున్నాయి. కాలక్రమేణా అనేక కొత్త జబ్బులు రావడం, వాటికి తగిన మందులను మానవుడు కనుగొని నివారించుకుంటూ, నయం చేసుకుంటూ వుండటం జరుగుతున్నది. అలా కొత్తగా వచ్చి మానవజాతిని పీడిస్తున్న ప్రాణాంతక జబ్బు ఎయిడ్స్. 1981కి ముందు దీని సంగతి ఎవరికీ తెలియదు. కాని నేడు ఇది ప్రపంచ వ్యాప్తమైంది. మొదట అమెరికాలోని పశ్చిమ తీర ప్రాంతంలో ఒక స్వలింగ సంపర్కుడైన యువకుడిలో దీనిని కనుగొన్నారు. ఆ తరువాత న్యూయార్కులోని స్టెరిలైజ్ చేయని సూదుల ద్వారా కలిసి మాదక ద్రవ్యాలను ఇంజక్టు చేసుకున్న సెక్స్ వ్యాపార మహిళల్లో కనబడింది. పలుమార్లు రక్తమార్పిడి దానం తీసుకోవలసిన హీమోఫీలియా, థలసేమియా వ్యాధులతో బాధపడుతున్న పిల్లల్లో కనుగొన్నారు. 1998 కల్లా ప్రపంచంలోని అన్ని దేశాల్లో ఎయిడ్స్ వ్యాధి వ్యాపించింది. ఎయిడ్స్‌కు చికిత్స లేక స్వస్థత లేదు. ఆపటం లేక నివారించటం ఒక్కటే పరిష్కారం.

'ఎయిడ్స్ అన్న మాటను వినని వారుండరు' అంటే నేడు అతిశయోక్తి కాదు. రేడియోల్లో, మైకుల్లో, కరపత్రాల్లో, వీధులలో బోర్డులలో, పోస్టర్లలో ఎయిడ్స్ గురించిన ప్రచారం జరుగుతున్నా హెచ్ఐవి/ఎయిడ్స్ సోకిన వారి సంఖ్య పెరుగుతున్నది. దీని పూర్తి అవగాహన కోసం, సామాన్య ప్రజలకు చైతన్యం కల్గించి ఎయిడ్స్ నివారణలో వారిని భాగస్వాములుగా చేయడమే ఈ వ్యాసం యొక్క ఉద్దేశం.

'ఎయిడ్స్ అంటే ఏమిటి ? ఎయిడ్స్ అంటే అక్వయిర్డ్ ఇమ్యూనో డెఫిషియన్సీ సిండ్రోమ్ - తెలుగులో సాంక్రమిక వ్యాధి నిరోధకత తగ్గుదల లక్షణావళి. శరీరంలో

వ్యాధి నిరోధక శక్తి తగ్గినందువల్ల కలిగే (వ్యాధి) లక్షణముల సముదాయం. అనగా వంశపారంపర్యంగా కాకుండా సంక్రమించిన వ్యాధి నిరోధక శక్తి తగ్గుదల వల్ల శరీరం రోగాల బారి నుండి తట్టుకోలేకపోవటం. ఇది ఒకే జబ్బు కాదు. హెచ్.ఐ.వి. వల్ల శరీరంలోని రక్షణ వ్యవస్థ నాశనమై కలిగే లక్షణాల సముదాయం.

హెచ్.ఐ.వి. అంటే ఏమిటి?

హెచ్-హ్యూమన్, ఐ-ఇమ్యూనో డెఫిషియన్సీ, వి-వైరస్ మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని నాశనం చేసే వైరస్ క్రిమి. మానవ శరీరంలో హెచ్.ఐ.వి.కి వ్యతిరేకంగా యాంటీబాడీలు వుండటాన్ని హెచ్.ఐ.వి. పాజిటివ్ అనీ, అవి కలిగి వున్న వ్యక్తిని హెచ్.ఐ.వి. పాజిటివ్ అని అంటారు.

హెచ్.ఐ.వి. జీవకణాన్ని రోగగ్రస్థం చేశాక అవి జీవకణం యొక్క జెనిటిక్ పదార్థంతో కలిసిపోయి అనేక సంవత్సరాలు నిద్రాణంగా వుంటాయి. అందువలన హెచ్ఐవితో రోగగ్రస్తులైన వ్యక్తులు కొందరు అనేక సంవత్సరాలు ఆరోగ్యంగా, ఏ లక్షణాలు లేకుండా, ఏ చిన్న జబ్బుగాని (పైకి) లేకుండా జీవిస్తారు. వారు హెచ్ఐవి రోగగ్రస్తులయ్యారు కాని ఎయిడ్స్‌ను కలిగి వుండరు. కొంతకాలం తరువాత హెచ్ఐవి నిద్రాణస్థితిని వీడి వేగంగా అభివృద్ధి చెంది చురుకుగా, క్రమేణా తీవ్రమైన రోగాలకు గురిచేసి చివరకు ఎయిడ్స్‌కు దారితీస్తుంది. జీవితకాలాన్ని కొంత పొడిగించే మందులున్నా ఎయిడ్స్ ఒక ప్రాణాంతకమైనది. సాధ్యమైనంత వరకు టీకాలకు, పూర్తి చికిత్సకు పరిశోధనలు జరుగుతున్నాయి. సాధారణంగా హెచ్.ఐ.వి.చే రోగగ్రస్తులైన వారిలో దాదాపు 50% పది సంవత్సరాలలో ఎయిడ్స్ దశకు చేరుకునే అవకాశం వుంది. మంచివార్త ఏమంటే వ్యాధిని ప్రారంభ దశలో కనుగొన్నట్లయితే ఆధునిక మందులతో, మంచి ఆహారం, తగు వైద్య సలహాతో గుర్తింపదగిన కాలానికి వారి జీవితాన్ని పొడిగించవచ్చు.

హెచ్.ఐ.వి. వ్యాధి ఎలా సహజంగా విస్తరిస్తుందో తెలిపే క్రమం : నాచురల్ హిస్టరీ ఆఫ్ హెచ్ఐవి ఇన్‌ఫెక్షన్/ఎయిడ్స్‌కి హెచ్.ఐ.వి. నిరోధక వ్యాప్తి ఒక వ్యక్తి నుంచి అతిథి (హోస్ట్) శరీరంలోకి వైరస్ ప్రవేశించిన (లైంగిక సంపర్కం ద్వారా / సూదుల ద్వారా / రక్తం ఎక్కిచుట ద్వారా) వెంటనే ప్రారంభం అవుతుంది. ఈ దశలో 'యాంటీబాడీ' పరీక్ష నిజమైన స్థితిని తెలుపలేదు. ఎందుకనగా యాంటీబాడీ తయారీకి కొంతకాలం పడుతుంది. కాబట్టి ఈ దశలో వైరస్ సోకిన వ్యక్తి (పరీక్ష చేశాక కూడా)కి తాను వ్యాధిగ్రస్థుడైనట్లుగాని, తన ద్వారా ఇతరులకు వ్యాపిస్తుందన్న సంగతి కాని తెలియదు. పరీక్షలో పాజిటివ్ అయ్యాక కూడా ఆ వ్యాధిగ్రస్థ వ్యక్తి ఆరోగ్యంగానే వున్నట్లు అనుభూతి పొందుతాడు. ఏ లక్షణాలు లేకుండా సంవత్సరాల తరబడి వుంటాడు. అందువల్ల ఆ హెచ్ఐవి వ్యాధిగ్రస్త వ్యక్తి ఇతరులకు వైరస్‌ను వ్యాప్తి జేస్తూ వుంటాడు. ఎటువంటి అనుమానం లేకుండానే ఇటువంటి హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్థ వ్యక్తి అతడు/ఆమె ఒక వాహకుడు (కెరీర్)గా పరిగణింపబడతాడు. హెచ్.ఐ.వి.ని వ్యాప్తి చేసే తత్వం జీవితంలో కలిగి వుంటారు. కాకపోతే సమయాన్ని బట్టి మారుతుంది.

హెచ్ఐవి వ్యాధిగ్రస్థం దశలు :

లక్షణాలను బట్టి దీనిని నాలుగు దశలుగా విభజించవచ్చు.

తీవ్రతరుణ వ్యాధి లక్షణాలు : హెచ్ఐవి వ్యక్తి శరీరంలోకి ప్రవేశించిన కొద్ది వారాలలో అతి త్వరలో ఈ తరుణ వ్యాధి దశ వస్తుంది. రక్తంలో మార్పులు వస్తాయి. ఇది 6-12 వారాలలో వస్తుంది. లింఫ్ గ్రంధులు వాచినపుడు వచ్చే జ్వరం వస్తుంది. జ్వరం, లింఫ్ గ్రంధులు వాచిపోవటం, తలనొప్పి, రాత్రిపూట చెమటలు పోయటం, దగ్గు వుంటాయి. ఒక్కోసారి చర్మంపై దద్దుర్లు రావటం లేక విరోచనాలు అవుతాయి. అయితే ఈ దశలో వుండే లక్షణాల బాక్టీరియా వల్ల గాని ఇతర వైరస్‌ల వల్ల కూడా కలుగుతాయి. కాబట్టి కొందరు దీనిని పట్టించుకోరు. కాని హెచ్ఐవి సోకిన వారిలో 70-80శాతం మందికి ఈ దశ వుంటుంది.

ప్రాథమిక వ్యాధి సోకిన దశ : రక్తంలో మార్పులు - హెచ్.ఐ.వి. వైరస్ సోకిన వారిలో 50 శాతం మందికి 6-12 వారాలలో ఫ్లూ వంటి జబ్బు వస్తుంది. ముక్కు కారటం, గొంతు నొప్పి, లింఫ్ గ్రంధులు వాయటం, 1 నుండి 3 వారాల వరకు చర్మంపై దద్దుర్లు రావటం వస్తాయి. ఈ దశలో ప్లాస్మాలో వైరస్‌లు ఎక్కువగా వుంటాయి.

రెండవ దశ : తొలి హెచ్ఐవి వ్యాధిగ్రస్థ దశ లేక లక్షణాలు లేని హెచ్ఐవి వ్యాధిగ్రస్థ దశ : భారతీయులలో ఈ దశ 4 నుండి 5 సంవత్సరాల వరకు వుంటుంది. శరీరమంతా తరచుగా లింఫ్ గ్రంధులు వాయటం పిజిఎల్ ఒక్కటే ఈ దశలోని ముఖ్య లక్షణం. వాచిన లింఫ్ గ్రంధులు 1-3 సెం.మీ. పరిమాణంలో నొప్పి లేకుండా, గట్టిగా అక్కడక్కడా వుంటాయి. తరచుగా ఫంగస్ లేక బాక్టీరియా వల్ల కలిగే సుఖ వ్యాధులతో సహా జబ్బు రావచ్చును. మొలుస్కం కాంటేజియోజం, హెర్పస్ జోస్టరు లేక నయం కాని చుండ్రుతో తలలో గోకుడు మొదలైనవి ఈ దశలో పెద్దల్లో కలిగే వ్యాధి లక్షణాలు లేక గుర్తులు. ప్లాస్మా వైరల్ లోడు తక్కువగానూ సిడి4 కేంటు సాధారణంగానూ వుంటుంది.



మూడవ దశ : ఈ దశ 1 నుండి 2 సంవత్సరాల వరకు వుంటుంది. ఊపిరితిత్తుల క్షయ, స్క్రోఫులోడెర్మా అను వ్యాధులు ఈ దశలో వస్తాయి. ఇంకా శ్వాసకోశానికి సంబంధించి బాక్టీరియా వల్ల కలిగే వ్యాధులు వస్తాయి. నయం కాని సుఖవ్యాధులు లేక తీవ్రమైన సుఖవ్యాధులు, తీవ్రంగా హెర్పస్ జోస్టరు లేక నోటిలో ఫంగస్ వ్యాధి. కాండీడియోసిస్ వస్తాయి. క్రమేణా సిడి4 కౌంటు తగ్గుతుంది. అలాగే ప్లాస్మా వైరల్ లోడు ఈ దశలో పెరుగుతుంది. జ్వరం రావటం, ఆకలి లేకపోవటం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు పోయటం సాధారణంగా వుంటాయి.

నాల్గవ దశ : హెచ్ఐవి వ్యాధిగ్రస్థ చివరి దశ - ఎయిడ్స్ : తీవ్రమైన అవకాశవాద వ్యాధులు ఉదా: క్షయ, మెదడు పొరల వాపు, సెరిబ్రల్ టాక్సీ ప్లాస్మోసిస్, విరోచనాలు ఈ దశలో వచ్చి భారతీయ ఎయిడ్స్ రోగుల్లో మరణానికి దారి తీస్తాయి. మెదడువాపు వ్యాధి, నూమోనియా లేక సైటోమెగాలోవైరస్ వ్యాధి మొదలైనవి వచ్చి మరణానికి దారి తీస్తాయి. ఎక్కువ కాలం హెచ్ఐవి వ్యాధిగ్రస్తం వల్ల ఎయిడ్స్/హెచ్ఐవి మెదడు వాపు, నరాల బలహీనత, హెచ్ఐవి జీర్ణకోశ జబ్బులు మొదలైనవి చివరికి వచ్చే పరిణామాలు. చివరకు మరణానికి దారితీస్తాయి.

జాతీయ ఎయిడ్స్ నివారణ, కట్టడి విధానము : ఈ విధానం ఉద్దేశం, లక్ష్యం ఏమంటే 2007 కల్లా సాధారణ జనాభాలో హెచ్ఐవి/ఎయిడ్స్ సోకటాన్ని సున్నా స్థాయికి తీసుకురావటం. మీరు హెచ్ఐవి సోకిన వారైతే : 1) రక్తమునుగాని, వీర్యమునుగాని, అవయవాలను (కిడ్నీ,కార్నియా) దానం చేయవద్దు 2) లైంగిక భాగస్వామితో మీ విషయం చెప్పండి. అంగప్రవేశము లేని లైంగిక చర్య చేయండి. లేదా కండోము వాడండి. 3) ఇతరులతో కలిసి ఉమ్మడిగా సూదులు సిరంజీలు వాడకండి. 4) మీరు సలహాకు వెళ్ళినపుడు డాక్టరుకు, పన్ను పీకించుకోవటానికి వెళ్లినపుడు దంత వైద్యునికి మీ విషయం తెలపండి. 5) స్త్రీకి గర్భం విషయాన్ని, వస్తే వుంచుకునే విషయాన్ని ఆలోచించండి. 6) కత్తిగాట్లుగాని, గాయాలు గాని, గీకుట వల్ల పుండ్లుగాని పడితే కట్టు కట్టుకుని వుండండి. 7) టూత్‌బ్రష్‌లను, రేజర్లను, పదునుగల యితర పరికరాలను ఉమ్మడిగా ఇతరులతో కలిసి వాడకండి. 8) సుఖవ్యాధులు వస్తే సాధ్యమైనంత త్వరగా డాక్టర్‌ను సంప్రదించి చికిత్సను పొందండి.

ఎయిడ్స్ వ్యక్తులను, కుటుంబాలను, జాతులను, దేశాలను నాశనం చేస్తుంది. ప్రభుత్వం సురక్షిత రక్తానికి గ్యారంటీ ఇవ్వగలదు. కాని వ్యక్తులు రక్షిత లైంగిక చర్యలకు తామే గ్యారంటీ చేసుకోవాలి. ఈ ఎయిడ్స్‌ను వృద్ధి కాకుండా నిరోధించుటకు ఇదొక్కటే మార్గం.

ఎయిడ్స్‌కు చికిత్స లేదు. నివారణ ఒక్కటే మార్గం. గుర్తుంచుకోండి. ఎయిడ్స్ చంపుతుంది. కనుక దేశపరంగా, రాష్ట్ర పరంగా, మనందరం నాలుగు చర్యలు చేపట్టినట్లయితే ఎయిడ్స్‌ను అధిగమించగలం. 1) ఎయిడ్స్ గురించి తెలుసుకోవటం, 2) రక్షిత లైంగిక సుఖాన్ని పొందటం. 3) ఎయిడ్స్ గురించి మీరుతెలుసుకున్న దాని ఇతరులకు చెప్పటం.. 4) ఎయిడ్స్‌కు గురైన వారి పట్ల శ్రద్ధ వహించి వారికి సేవలందించటం. మీ అందరి స్నేహితులందరికీ పైన చెప్పబడిన సందేశాలను చెప్పి మీరుకూడా ఎయిడ్స్‌ను కట్టడి చేసే కార్యక్రమంలో సహాయ పడవచ్చు. దీనికి ఏమీ ఖర్చు కాదు. నేడు దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఎయిడ్స్ ఉచిత కౌన్సిలింగ్ సెంటర్లు వున్నాయి. అవసరమైన వారికి ప్రధాన ఆసుపత్రులలో ముఖ్యంగా మెడికల్ కాలేజీలున్న చోట, జిల్లా ప్రధాన ఆసుపత్రుల్లో, ఇంకా స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే ఆసుపత్రుల్లో ఎయిడ్స్ రోగులకు సేవలందించబడుతున్నాయి. ప్రజలూ మేల్కొనండి! ఎయిడ్స్‌ను ఎదిరిద్దాం! చైతన్యంతో నివారిద్దాం!!

రిజర్వేషన్లపై 'ఊర్మిళ' నవల

ఆ మధ్య భారతీయ సమాజాన్ని అతలాకుతలం చేసిన రిజర్వేషన్ల సమస్య, రాజకీయ నాయకులకు ఎప్పుడూ ఒక ఆయుధంగానే పనికివస్తుంది. తరతరాలుగా సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన తరగతులవారికి రిజర్వేషన్ సౌకర్యం కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచే విధంగా రాజ్యాంగపరమైన చర్యలను తీసుకోవడం హర్షనీయమే. అలాగని అందరికీ విద్యా, ఉద్యోగావకాశాలు కల్పించే స్థితిలో ప్రభుత్వం లేదు. ఈ చిక్కు సమస్య వల్ల ఎందరి జీవితాలు అల్లకల్లోలమయ్యాయో తెలిపే నవల "ఊర్మిళ"

డిప్యూటి కలెక్టర్ కూతురైన ఊర్మిళ దళితురాలు కావడం వల్ల ఆమెకు తక్కువ మార్కులొచ్చినా కాలేజీలో సీటు వస్తుంది. బ్రాహ్మణుడైన రామశాస్త్రికి ఎక్కువ మార్కులొచ్చినా డొనేషన్ కట్టే తాహతు లేక అతను చదువుకోలేని పరిస్థితి. ఒక తెలివైన విద్యార్థికి సీటు రాకపోవడం అన్యాయమని భావించిన ఊర్మిళ, తన తండ్రితో చెప్పి అతనికి కాలేజీలో సీటు ఇప్పించడమే కాకుండా అతడ్ని అతడి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటుంది. బ్రాహ్మణులంటే అమిత ద్వేషం గల ఊర్మిళ తండ్రి తన కూతురు కలెక్టర్‌లాంటి మంచి సంబంధాలను వదులుకొని ఎక్కడ రామశాస్త్రిని ప్రేమిస్తుందోనని, వాళ్ల కుటుంబాన్ని ఊరు విడిచి వెళ్లేలా బాధలు పెడతాడు. రామశాస్త్రికి అండగా నిలిచిన ఊర్మిళ అతడ్నే ప్రేమించి పెళ్లాడుతుంది. రామశాస్త్రి డాక్టర్ చదువుకోసం చిన్న ఉద్యోగంలో చేరుతుంది. రామశాస్త్రిని చదివిస్తూ, అతడి కుటుంబాన్ని కూడా పోషిస్తుంది. ఊర్మిళ పెళ్లితో ఆమె తల్లిదండ్రులు ఆమెతో అన్ని బంధాలు తెంచుకుంటారు. అనుకోకుండా ఒక ప్రమాదంలో మరణిస్తారు. ఊర్మిళ కష్టంతో కోలుకున్న రామశాస్త్రి కుటుంబం, రామశాస్త్రి డాక్టర్ కావడంతో వాళ్ల ప్రవర్తనల్లో ఊహించని విధంగా మార్పు వస్తుంది. రామశాస్త్రి కూడా పైకెదిగే క్రమంలో ఊర్మిళ నుండి దూరమై, ఒక డబ్బున్న కులమింటి యువతితో పెళ్లి చేసుకోవడానికి, తద్వారా అమెరికా వెళ్లిపోవడానికి నిర్ణయించుకుంటాడు. అప్పుడు రామశాస్త్రికి, అతని కుటుంబానికి ఊర్మిళ దళితురాలన్న విషయం గుర్తు వస్తుంది. వాళ్ల అవకాశవాదాన్ని, వంచనను ఏవగించుకున్న ఊర్మిళ తన బిడ్డను తీసుకుని తన బతుకు తానే బతుకుతుంది. పెరిగి పెద్దయి గంగాధర శాస్త్రిగా పిలువబడే ఆమె కొడుకుకు మెడికల్ సీటు రాకపోవడంతో మండల వ్యతిరేక ఉద్యమంలో చేరి ఆత్మహత్య చేసుకుంటాడు. ఈ విషయం తెలిసి కుప్పకూలిపోయిన ఊర్మిళ మండల ఉద్యమానికి మద్దతుగా తన గొంతును కలపడంతో నవల ముగుస్తుంది.

రిజర్వేషన్లతో ఉన్నతస్థాయికెదిగిన యువతీయువకులను పెళ్లి చేసుకోవడంలో అగ్రవర్ణాలవారే ముందుండటంలో వారి అవకాశవాదం ఎలా ఉంటుందో తెలపడానికి రచయిత్రి ఊర్మిళ-రామశాస్త్రి జంటను ఉదాహరణగా తీసుకున్నారని భావించొచ్చు. రిజర్వేషన్లను ఖండించడంతో మొదలయిన ఈ నవల రిజర్వేషన్లకు మద్దతు పలకడంతో ముగుస్తుంది. రిజర్వేషన్లు కలిగివున్న డిప్యూటీ కలెక్టర్‌లాంటి క్రీమిలేయర్లు, రామశాస్త్రి - గంగాధరశాస్త్రి లాంటి ప్రతిభ ఉన్నా సీట్లురాని అగ్రవర్ణ విద్యార్థులను కథావస్తువుగా చేసుకున్న రచయిత్రి స్పష్టంగా రిజర్వేషన్ల మీద తన అభిప్రాయాన్ని చెప్పలేక పోయారు. ఇంతకూ రచయిత్రి రిజర్వేషన్లను సమర్థించిందా? ఖండించిందా? అంటే చెప్పడం కష్టం. ఒక విధంగా చూస్తే క్రీమిలేయర్లకు రిజర్వేషన్ సౌకర్యాన్ని ఉపసంహరింపజేసి, ప్రతిభ ఉన్న బీద కుటుంబాలకు చెందిన అగ్రవర్ణాలకు కూడా అవకాశాలు కల్పించాలని పరోక్షంగా సూచిస్తారు. కాని ఇరువర్గాలవారికి సమాన న్యాయం కల్పించే విధానాన్ని సూచించడం చాలా కష్టం కాబట్టే ఆ పరిష్కారాన్ని ఈ నవలలో వెతకలేం. విద్య ప్రైవేటీకరణ అయి కార్పొరేట్ కాలేజీలుగా పెరిగిపోతున్న దశలో చదువు ఎవరికైనా అందని, మావి పండు లాగా మిగిలి పోయినపుడు...... రిజర్వేషన్లు ఎంత వరకు ఆదుకుంటాయో అనుమానాస్పదమే.

- కె.పి.అశోక్‌కుమార్

ఊర్మిళ
రచన : డా॥ వాసిరెడ్డి సీతాదేవి
వెల : రూ.90/-;
పేజీలు : 224
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు

స్వీకారం

మహామనీషి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్
రచన : రావినూతల శ్రీరాములు
వెల : రూ. 20/-; ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు



నమ్మకాలు - నిజాలు
రచన : సి.వి. సర్వేశ్వర శర్మ, చుక్కపల్లి పిచ్చయ్య
ప్రతులకు : చుక్కపల్లి పిచ్చయ్య, డోర్ నెం.26-3-51, సన్యాసిరాజు వీధి, గాంధీనగరం, విజయవాడ - 03

విశ్వకర్మ ప్రకాశము
ఆధునిక వాస్తు సమస్యలకు సమాధాన గ్రంథము
వ్యాఖ్యానం : జ్యోతిషవిశారద ఎం. విశ్వనాథ రాజు;
వెల : రూ. 116/-; ప్రతులకు : శ్రీమతి ఎం.ప్రభావతి, టైప్-3 డి2, ఎన్.పి.ఎ. క్యాంపస్, శివరామ్‌పల్లి, హైదరాబాద్, విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు, శ్రీగోపిశెట్టి పబ్లికేషన్స్, హైదరాబాద్, ఠాగూర్ పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్

సరోజిని



కనువిందు చేసే కులూ - మనాలి

హిమాచల్‌ప్రదేశ్ పేరు వింటేనే మన స్మృతిపథంలో అద్భుత అందాలు దర్శనమిస్తాయి. ప్రకృతి ప్రసాదించిన అద్భుత అందాల రాష్ట్రంగా, పర్యాటకుల పాలిట స్వర్గసీమగా ప్రసిద్ధిగాంచిన ప్రదేశాలలో కులూ - మనాలి ఒకటి. స్వచ్ఛమైన ప్రకృతి అందాలు మనల్ని మరో లోకాలకు తీసుకుపోతాయి. అక్కడి నుంచి వచ్చేసిన తరువాత కూడా ఆ అందాలు మనల్ని వెన్నంటి ఉంటాయి. ఇక్కడ చూడదగ్గ అనేక అద్భుత ప్రదేశాలు ఉన్నాయి.

హిమాలయ సానువుల ఒడిలో ఒదిగి ఉన్న పర్యాటకుల స్వర్గంగా దీనిని అభివర్ణించవచ్చు. శీతాకాలంలో హిమాచల్‌ప్రదేశ్‌ను పర్యటించాలనుకునే పర్యాటకులు పెద్ద సంఖ్యలో ఉంటారు. ఈ కాలంలో అక్కడ కురిసే మంచును, తెల్లని దుప్పటి పరచినట్లుండే పర్వతశ్రేణులను తిలకించడం ఒక అద్భుత అనుభూతి. పచ్చటి మైదానాలు, మంచు కప్పబడిన అడవులు తిలకించడం ఎన్నటికీ నిలిచి ఉండే అందమైన అనుభూతి. హిమాచల్ ప్రదేశ్‌ను సందర్శించిన పర్యాటకులెవరైనా కులూ లోయను, మనాలిని సందర్శించకపోతే ఆ యాత్ర సంపూర్ణం అన్పించుకోదు. కులూ - మనాలి సందర్శన అనేది హిమాచల్‌ను సందర్శించిన ఏ పర్యాటకునికైనా ప్రథమ స్థానంలో ఉంటుంది.

కులూ - మనాలి సందర్శనకు పండుగలు, ఉత్సవాల సమయం చాలా ఉత్తమమైనది. అప్పుడు హిమాచల్ ప్రజల కళలు, సంగీతం, సంప్రదాయాలు ఎంతో ఆహ్లాదాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయి. కులూ లోయలో జరిగే దసరా ఉత్సవాలకు పర్యాటకులు చాలా పెద్ద సంఖ్యలో హాజరవుతారు. మనాలి అనేది సముద్ర మట్టానికి 2,050 మీటర్ల దూరంలో ఉంది. రోహతాంగ్ పాస్ పాద సానువుల్లో ఉంది. అద్భుత అందాల ఈ పర్వత విడిది మరువరానిది. కులూ లోయలోని పచ్చటి చెట్ల మధ్య, పక్షుల కిలకిలా రావాల నడుమ గడపడం ఓ చక్కటి అనుభూతి.

మనాలికి సమీపంలో అనేక ఆసక్తికరమైన ప్రదేశాలున్నాయి. రెండు కిలోమీటర్ల దూరంలో హిడింబి ఆలయం ఉంది. మూడు కిలోమీటర్ల దూరంలో వశిష్ఠ మోనాస్టరీలు, 16 కిలోమీటర్ల దూరంలో జగత్‌సుఖ్ ఉంది. లాహౌల్ ముఖద్వారంగా పిలవబడే రోహతాంగ్ పాస్ 3,980 మీటర్ల ఎత్తున వెలసి ఉంది. అక్కడి నుంచి కులూ లోయ అందాలను, మంచుతో కప్పబడిన పర్వతాలను, కిందికి దుముకుతున్న జలపాతాలను, విశాలమైన పర్వతాల అందాలను ఆస్వాదించవచ్చు. పర్యాటక శాఖ అక్కడికి రోజూ ట్రిప్పులను ఏర్పాటు చేస్తుంది. 1,851 కిలోమీటర్ల ఎత్తున ఉన్న నగ్గర్ అనేది కులూ రాజుల రాజధాని. అనేక సంవత్సరాల పాటు దీనిని రాజధానిగా చేసుకొని వారు పాలన చేశారు. ఇప్పుడు అక్కడ ఉన్న రాజభవనాన్ని హెచ్‌పిటిడిసి హెరిటేజ్ హోటల్‌గా మార్చారు. ఇక్కడున్న ఆర్ట్ గ్యాలరీ, చిన్న ఆలయం చూడదగినవి.

స్వచ్ఛమైన జలాలతో ప్రవహించే నదులు చూపరులకు ఉల్లాసాన్నిస్తాయి. బియాస్ నది కులూ-మనాలి, మండి మీదుగా ప్రవహిస్తుంది.



పార్వతీ నది మణికర్ణ వైపుగా ప్రవహిస్తుంది. మణికర్ణలో వెచ్చటి సల్ఫర్ నీటి బుగ్గలు ఉన్నాయి. రోరిచ్ ఆర్ట్ గ్యాలరీ, త్రిపుర సుందరి, మనోహర్ ఆలయాలు చూడదగ్గవి. మనాలికి 13 కిలోమీటర్ల దూరంలో భ్రిగు సరస్సు ఉంది. కులూ - మనాలి ప్రాంతంలో అనేక వేడి నీటి బుగ్గలు ఉన్నాయి. ఇక్కడ ఉన్న జంతు సంరక్షణశాలలు, నేషనల్ పార్కులలో సమయం ఇట్టే గడిచిపోతుంది. కులూలోని పార్వతి లోయలో ఉన్న గ్రేట్ హిమాలయన్ నేషనల్ పార్క్, మనాలీలోని మనాలి జంతు సంరక్షణశాల, మాజీకొరాన్ పక్షి కేంద్రం, శిఖరీదేవి జంతు సంరక్షణశాల వంటి అనేక ప్రసిద్ధిగాంచిన ప్రదేశాలున్నాయి.

ఇక్కడ పండుగలు, ఉత్సవాలు జరిగే సమయంలో వెళ్తే ఎక్కువగా ఆహ్లాదాన్ని పొందగలం. ఫిబ్రవరి-మార్చిలో మండీలో శివరాత్రి ఉత్సవాలు జరుగుతాయి. మార్చిలో బిలాస్‌పూర్‌లో గొర్రెల ఉత్సవం జరుగుతుంది. అక్టోబర్ - నవంబర్ నెలల్లో కులూలో దసరా ఉత్సవాలు జరుగుతాయి. కులూ - మనాలికి పర్యాటకులు ఎక్కువగా వేసవిలో వస్తారు. అయితే శీతాకాలంలో కొన్ని శీతాకాల క్రీడలను ఆడుతూ గడపవచ్చు.

అన్ని ఆదాయ వర్గాల వారికి అందుబాటులో ఉండే హోటళ్ళు అనేకం ఇక్కడ ఉన్నాయి. ఖరీదైన డీలక్స్ హోటళ్ళ నుంచి చౌకగా ఉండే హోటళ్ళ వరకూ అన్ని స్థాయిల విడిది గృహాలు ఇక్కడ ఉన్నాయి. అందుబాటులో ఉండే ధరల్లో అనేక హెచ్‌పిటిడిసి హోటళ్ళు ఉన్నాయి. కులూ - మనాలి సందర్శనకు చక్కటి బస్ సదుపాయాలు ఉన్నాయి.

మనాలికి ఢిల్లీ 355 కి.మీ. దూరంలో ఉంది. మనాలికి కులూ 40 కి.మీ. దూరంలో ఉంది. అక్కడికి బస్ లేదా రైలులో వెళ్ళవచ్చు. కులూ - మనాలీలు ఆధునికత, సాంప్రదాయికతల మేలు కలయికగా ఉండటంతో పర్యాటకులను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. అవకాశముంటే ఒక్కసారైనా చూడదగ్గ పర్యాటక ప్రాంతమిది.

సినీరంగ భీష్మ

డి.వి.ఎస్.రాజు

హెచ్. రమేష్‌బాబు

అది 1980వ సంవత్సరం. భారత ప్రభుత్వం ఒక తెలుగు సినీ రంగ ప్రముఖుడిని జాతీయ చలన చిత్ర అభివృద్ధి సంస్థకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా నామినేట్ చేసింది. కానీ జాతీయ స్థాయిలో మార్కెట్ కలిగిన ఉత్తర భారత సినీ ప్రముఖులకు ఈ ప్రతిపాదన నచ్చలేదు. దాంతో ఆ అత్యున్నత పదవికి సత్యాజిత్‌రేను నియమించాలని వాదిస్తూ ప్రభుత్వంపై పరోక్ష వత్తిడి తెచ్చారు. మరోవైపు పత్రికల్లో సైతం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడారు. ఇదంతా గమనిస్తున్న ఆ నామినేట్ చేయబడిన వ్యక్తి 'ఈ గొప్ప పదవికి 'రే' నే అర్హులని ఆయన బోర్డులో సభ్యులుగా కొనసాగేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని లేఖ రాశారు. అయితే మరో వైపు రే "వివాద రహితుడూ, సినీ రంగంలో అన్ని విభాగాల గురించి క్షుణ్ణంగా తెలిసిన అతడినే అధ్యక్షుడిగా నియమించమ"ని ప్రభుత్వానికి లేఖ రాసి వివాదానికి తెరదించారు. అలా ఒక ప్రపంచ ఖ్యాతి గాంచిన దర్శకుడు 'రే' తో వివాద రహితుడనిపించుకున్న ఆ తెలుగు వాడెవరో కాదు. తెలుగు సినీ రంగానికే భీష్మునిగా పేరొందిన 'డి.వి.ఎస్.రాజు'. ఇటీవల 14.11.04న 'ఆకృతి' సాంస్కృతిక సంస్థ "హెచ్.ఎం.రెడ్డి పురస్కారం"తో గౌరవించింది.

డి.వి.ఎస్.రాజు తెలుగు సినీ రంగంలో ఎన్నో చారిత్రక నిర్ణయాలకు బీజాలు వేసిన కర్మ యోగి. తూర్పు గోదావరి జిల్లా అల్లవరంలో మాతామహుల ఇంట 1928 డిసెంబర్ 13న జన్మించారు. తండ్రి దాట్ల బలరామ రాజు 1962 నుండి రెండు సార్లు పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన వ్యక్తి. ఆయన నాయకత్వ లక్షణాలను డి.వి.ఎస్.రాజు విద్యార్థి దశలోనే పుణికి పుచ్చుకున్నారు.

వైద్యవిద్య కోసం మద్రాసు వచ్చిన రాజుగారు 1950లో 'సినీ లితో వర్క్స్' పేర సినిమా వాల్‌పోస్టర్లు ముద్రించడంతో సినీ రంగంలో ప్రవేశించారు. ఆ కాలంలో ఎన్టీఆర్ తీసిన 'పిచ్చిపుల్లయ్య' పోస్టర్లు ముద్రించారు. ఆయనతో ఏర్పడిన పరిచయం ఆ తర్వాత ఎన్.ఏ.టి. సంస్థలో భాగస్వామ్యం పొందే స్థాయికి ఎదిగింది. వారు తీసిన 'జయసింహ',

'పాండురంగమహత్మ్యం', 'సీతారామకళ్యాణం', 'గులేబకావళికథ' తదితర చిత్రాల నిర్మాణంలో డి.వి.ఎస్.రాజు పాలుపంచుకున్నారు.

ఈ భాగస్వామ్యంలో పనిచేసిన అనుభవంతో 1959లో స్వంతంగా 'ప్రగతి ఆర్ట్స్' బ్యానర్‌పై తొలిసారిగా అక్కినేని హీరోగా 'మా బాబు' తీశారు. ఆ తరువాత తమిళంలో 'అన్బుమగన్' తీసారు. ఈ రెండు చిత్రాల తదుపరి డి.వి.ఎస్.ప్రొడక్షన్స్‌ను నెలకొల్పి మూడున్నర దశాబ్దాల పాటు పాతిక విజయవంతమైన సినిమాలు తీసారు. ఈ డి.వి.ఎస్. బ్యానర్‌పై రాజుగారు మొదట నిర్మించిన సినిమా "ఘంగమ్మ శపథం" (1964). ఇది మొదలు హీరో

(డిశెంబర్6, అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా
కుల వివక్ష వ్యతిరేక భావాల్ని తలుచుకుందాం)

ముట్టుడోల్లు

ఎండ్లానేనే అంటవు
అన్నిట్లా ఏలువెడ్తవు
కనుబొమ్మలు కల్సుకునుడు
ఎంత అవద్దమో
నీ తండ్లాడుడంతా ఒల్లెక్కమే

నాల్గు పదుల పాతబడ్డ
బతుకుని ఇప్పుతున్నా
నడక నడకకూ తాకిన
నెత్తుటి రాల్లను ఎత్తి చూపుతున్నా
నా అక్షరాన్ని కూడా
ఆలింగనం చేసుకోని నీ నాలుక



నీ బతుకు చిత్రాలని చూడనిస్తావని
నడిమింట్ల పలారం తినిపిస్తావని
ఎట్లా నమ్మాలి !
నోటికచ్చిన బుక్క
మాకెప్పుడు దక్కిందని
ఎప్పటికీ కాకి బతుకే
ఒకడేమో కర్రెదనంతో దూరమంటడు
ఇంకోడేమో కూత జూసి కస్సుమంటడు
మా లేనితనమేగదా మీ ఊపిరి

-డా॥ ఉదారి నారాయణ

ఎన్.టి.ఆర్.తో పిడుగురాముడు (1966), తిక్కశంకరయ్య (1968), గండికోటరహస్యం (1969), చిన్ననాటిస్నేహితులు (1971), ధనమా? దైవమా? (1973) చిత్రాలు నిర్మించారు.

కె.విశ్వనాథ్ దర్శకత్వంలో శోభన్‌బాబు హీరోగా 'జీవనజ్యోతి' నిర్మించి ఉత్తమచిత్రంగా నంది అవార్డు అందుకున్నారు. విశ్వనాథ్‌తోనే నూతన్‌ప్రసాద్‌ని హీరోగా చేసి 'ప్రెసిడెంట్ పేరమ్మ', కృష్ణంరాజు హీరోగా 'అల్లుడు పట్టిన భరతం' నిర్మించారు. ఈ నేపథ్యంలో డి.వి.ఎస్.రాజు 'ప్రణయగీతం', వేజేళ్ల సత్యనారాయణతో 'మార్చండి మనచట్టాలు', బాలకృష్ణ హీరోగా 'భానుమతి గారి మొగుడు', చిరంజీవి-రాఘవేంద్రరావులతో 'చాణక్యశపథం', చాలాకాలం పాటు సినిమాలకు దూరంగాఉన్న శోభన్‌బాబుతో 'దోషి నిర్దోషి', సుమన్‌తో 'ఛాంపియన్' నిర్మించారు. తెలుగు చిత్రాలతోబాటు తమిళంలో "కమ్మన్ కడమై", హిందీలో 'ముఝే ఇన్సాఫ్ చాహియే' (తెలుగులో 'న్యాయంకావాలి'కి రిమేక్) చిత్రాలు నిర్మించారు. ఈయన నిర్మించిన చివరిసినిమా 'రాజధాని' (1993). ఈ సినిమాల్లో ఏ మూడో నాలుగో మాత్రమే ఫెయిలైనవి. మిగతావన్నీ విజయం సాధించినవే కావడం విశేషం. నంది, ఫిలింఫేర్ అవార్డులు కూడా అందుకున్నాయి.



డి.వి.ఎస్.రాజు నిర్మాతగా తన విజయయాత్రను కొనసాగిస్తూనే సినీ పరిశ్రామిభివృద్ధికి తనవంతు కృషి చేయనారంభించారు. 1955లో 'దక్షిణ భారత సినీ నిర్మాతల మండలిని స్థాపించారు. ఈ మండలికి కార్యదర్శిగా 10 సంవత్సరాల పాటు పనిచేసారు. 1977లో ఈ మండలికే అధ్యక్షుడై నూతన భవన నిర్మాణానికి కృషి చేసారు. ఇందులోనే ప్రివ్యూ థియేటర్‌ను స్థాపించారు. ఈ మండల సారథ్యంలోనే ఫిలిం ఇన్‌స్టిట్యూట్ కూడా ప్రారంభించారు. దక్షిణ భారత దేశంలో అగ్రశ్రేణి హీరోలైన చిరంజీవి, రజనీకాంత్, రాజేంద్రప్రసాద్, శుభలేఖ సుధాకర్, భానుచందర్, మోహన్ వంటి వారు ఈ ఇన్‌స్టిట్యూట్ లో శిక్షణ పొందినవారే కావడం విశేషం. తొలి ఫిల్మోత్సవ్ 1978లో మద్రాస్‌లో డి.వి.ఎస్.రాజు నేతృత్వంలోనే జరిగింది.

1980లో నెలకొన్న భారత చలనచిత్ర సమాఖ్యకు తొలి అధ్యక్షునిగా నియమితులైన రాజుగారు జాతీయ స్థాయిలో సినిమా రంగ అభివృద్ధికి చేసిన సేవలు గణనీయమైనవి. గ్రామీణ ప్రాంతాలలో సినిమా హాళ్ల నిర్మాణానికి, వాటి మెరుగుదలకు ఆర్థికసాయం చేయడం, సబ్‌టైటిలింగ్ సౌకర్యాన్ని బొంబాయిలో, 16 ఎం.ఎం. కెమెరాలు, రికార్డింగ్, ఎడిటింగ్ సౌకర్యాలను కలకత్తాలో, ఫిలిం నుండి వీడియో ట్రాన్స్‌ఫర్ సౌకర్యాన్ని మద్రాసులో ఏర్పాటు కావడానికి రాజుగారి సంచలన నిర్ణయాలే కారణం. మరోవైపు ఈ ఎన్.ఎఫ్.డి.సి. ఆర్థిక సాయంతో మృణాళ్‌దా, శ్యాంబెనెగళ్, నిహలాని వంటి వారు సినిమాలు తీసేలా ఊతమిచ్చారు. చాలా కాలం పాటు ఫైళ్లలోనే మగ్గిన 'గాంధీ' చిత్రం ప్రాజెక్ట్ ఈయన కాలంలోనే అటెన్‌బరో దర్శకత్వంలో రూపుదిద్దుకుంది. ఎన్.ఎఫ్.డి.సి. సర్ అటెన్‌బరో పిక్చర్స్ సంయుక్తంగా రూపొందిన ఈ గాంధీ చిత్రానికి వచ్చిన లాభాల్లో 5 శాతం మొత్తాన్ని వృద్ధ కళాకారులకు పెన్షన్‌గా ఇచ్చేందుకు ఒక ట్రస్టును నెలకొల్పారు. దీంతో దేశవ్యాప్తంగా 800 మంది పేద సినీ కళాకారులు నెలకు 750 రూపాయల భృతిని పొందుతున్నారు. విశేషమేమిటంటే 1990లో రెండవసారి కూడా ఎన్.ఎఫ్.డి.సి.కి. అధ్యక్షునిగా నియమితులైనారాయన.

మరోవైపు హైదరాబాద్‌లో జరిగిన తొలి ఫిల్మోత్సవ్ (1980) డివిఎస్ రాజుగారి ఆధ్వర్యంలోనే జరిగింది. 1984లో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర అభివృద్ధి సంస్థకు అధ్యక్షులయ్యారు. ఇంకా ఆయన 'ప్రొడ్యూసర్స్ కౌన్సిల్', 'ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా'ల అధ్యక్షునిగా కూడా పనిచేశారు. గత మే వరకు కూడా ఆయనే ఆంధ్రరాష్ట్ర చలనచిత్ర, నాటక, టి.వి. అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా కొనసాగారు. 1998 నుండి ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షునిగా వ్యవహరించారు.

అరశతాబ్దం పాటు సినీ రంగ సేవలకు గుర్తింపుగా డి.వి.ఎస్.రాజు గౌరవాలు చాలానే ఉన్నాయి. 1994లో దక్షిణభారత చలనచిత్ర వాణిజ్య మండలి 'భీష్మ' అవార్డుతో సత్కరించింది. 1998లో జరిగిన ఇఫికి ఈయనే ముఖ్య అతిథులుగా గౌరవమందుకున్నారు. 1999 జాతీయ సినీ అవార్డుల జ్యూరీ ఛైర్మన్‌గా వ్యవహరించారు. 1999-2003 బాలల చలన చిత్రోత్సవాల జ్యూరీ సభ్యులుగానూ ఉన్నారు. 2002లో బొంబాయిలోని 'ఫాల్కే అకాడమి' అవార్డు అందుకున్నారు. 1988లో రాష్ట్ర ప్రభుత్వం ప్రసిద్ధ 'రఘుపతి వెంకయ్య నాయుడు' అవార్డు తోనూ, 2001లో కేంద్ర ప్రభుత్వం "పద్మశ్రీ"తోనూ గౌరవించాయి. ఎన్టీఆర్ నేతృత్వంలో కరువు, యుద్ధ సంక్షేమ నిధుల సేకరణకు ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలకు రాజుగారే ఆర్గనైజర్. పలుమార్లు రాష్ట్ర సినీ అవార్డుల జ్యూరీ ఛైర్మన్‌గా ఉన్నారాయన.

విజయవంతమైన బహుభాషా చిత్రాల నిర్మాత డి.వి.ఎస్.రాజుగా ప్రస్తుతం చిత్ర నిర్మాణానికి దూరంగా ఉన్నారు. 'ప్రస్తుతం ఇండస్ట్రీలో డబ్బున్నవాడే నిర్మాత అయికూర్చున్నాడు. సినిమాలంటే కేవలం వ్యాపారమనే సినిమాలు తీస్తున్నారు. 99 శాతం హింసాత్మక చిత్రాలే వస్తున్నాయి. రొటీన్ ఫార్ములానే అందరూ పాటిస్తున్నారు" అనంటారు. నిరంతరం సినీరంగ అభివృద్ధిని కాంక్షించే డివిఎస్‌కి ఇప్పుడు ఆకృతివారిచ్చిన "హెచ్.ఎం.రెడ్డి పురస్కారం" చంద్రునికో నూలుపోగు వంటిదే. ఇన్ని పదవులకు వన్నెతెచ్చి, అవార్డుల గౌరవాన్ని పెంచిన డి.వి.ఎస్. రాజు గారిని రాబోయే సంవత్సరాలకు ప్రకటించే "దాదా ఫాల్కే, ఎన్టీఆర్ జాతీయ అవార్డులకు గాను ఎంపిక చేస్తే ఈయనకన్నా అర్హులు మరొకరు ఉండరనేది నిర్వివాదాంశం.

ముద్దాయికి మద్దెలా?!



మన ఇచ్ఛకు నచ్చినట్లు
విధి విధానముంటుందా ?
అచ్చమైన పిచ్చి తలపు
ఇంతకంటే వేరుందా ?

సగటు వారికొక దృష్టి
స్వామి వారికొక దృష్టి
చూడమనదు న్యాయ దృష్టి
మనకు తగదు హ్రస్వ దృష్టి

ముద్దాయిని ముద్దాయని
పెద్ద బుద్ధి చాటండి.
మద్దతిచ్చి మద్దెలేసే
పద్ధతి నిరసించండి

నూరు మంది నేరగాళ్ళు
తప్పించుకు పోవుగాక
కళ్ళముందరి కత్తి వేట్లకు
కళ్ళున్నా కబోది కావద్దు

-దోనె

న్యాయసలహాలు

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

పెద్దమ్మది న్యాయమా? మాది న్యాయమా?

మా నాన్నగారు వాళ్ళు ముగ్గురు అన్నదమ్ములు. వారిలో చిన్న తమ్ముడు (బాబాయి) పెళ్ళికాకముందు చనిపోయారు. రెండవ వారు మా నాన్నగారు. మా పెదనాన్నగారు పెద్దవారు. వారు ఆస్తులు పంచుకోలేదు. కానీ మా పెద్దనాన్న చనిపోయి 10 సంవత్సరాలు అవుతున్నది. వారికి సంతానం లేదు. మా అమ్మ ఆయనను చంపినదని అనుకుంటోంది. మా పెదనాన్నగారి ఆస్థి చాలా ఉంటుంది. మాది అంతే ఉంటుంది. మా నాన్నగారికి ముగ్గురు కొడుకులు, ఒక అమ్మాయి. అందరూ చిన్నవారే. నేను రెండవ అబ్బాయిని. మా పెద్దనాన్నగారి భార్య మా ఆస్తి పంచమని అడుగుతోంది. అది ఎంతవరకు న్యాయం? తనకి పిల్లలు ఉంటే అడిగినా సమంజసంగా ఉంటుంది. కానీ తను ఒంటరి, ఎవరినో బంధువుల అమ్మాయిని తెచ్చుకుని పెంచుకొని మూడు లక్షల కట్నం ఇచ్చి వివాహం చేసింది. తను ఎంత ఇచ్చింది ఏం చేసింది అన్నది కాదు. మా ఆస్థిలో సగం వాటా కావాలని మా ఇంటి వద్దకు వచ్చి నానా రభస చేసి మాతో మాట్లాడని వారితో చేతులు కలిపి ఇంకా పగవారిని చేస్తోంది. ఆవిడ అడుగుతున్న ఆస్థి పంపకాలు న్యాయమా? మాది న్యాయమా? తగిన సలహా ఇవ్వగలరు.

– సీతారామకృష్ణ, ఊరుపేరు లేదు.

మీ నాన్నగారికి ముగ్గురు అన్నదమ్ముల్లో పెండ్లికాని బాబాయి చనిపోతే మిగతా ఇద్దరు సహోదరులకే ఆస్థి చెందుతుంది. మీ పెదనాన్నగారిని మీ అమ్మ చంపిందని అంటున్నారన్నారు. అది అపవాదు అని మీ తరఫున ఆమెకు చెప్పించినట్లు లేదు. దీనిని ఆమె పూర్తిగా నమ్మడం వల్లే మీ మీద అలా చేస్తుండవచ్చు. న్యాయపరంగా, చట్టపరంగా మీ పెదనాన్నగారి వారసులుగా మీ పెద్దమ్మకే ఆయన వాటా హక్కు ఉంటుంది. ఆమెకు నెలకు ఇంత అని కాకుండా ఆమెను ఒప్పించి ఒకేసారి ఒప్పందం చేసుకుని పెద్ద మొత్తం ఇచ్చేలా ఒప్పించండి. ఆమెను అలా ఒప్పించకపోతే కోర్టులో దావా వేసుకునే తన వాటా రాబట్టుకోగలదు.

మీ అనుమానమే.....!

నాకు 1998లో నా మరదలితో పరిచయమయ్యింది. మార్చిలో మా పెళ్ళి జరిగింది. పెళ్ళిలో కార్యక్రమమైన శామడపట్టి రోజు 50 సంవత్సరాల వ్యక్తి ఆమె గదిలోకి వెళ్ళాడు. అతడు ఆమెకు చాలా దూరపు చుట్టం. అతడు వెళ్ళగానే నేను వెళ్ళాను. అతడు గబగబా పరుగెత్తి అక్కడి నుండి వాళ్ళ ఊరికి చెప్పకుండానే వెళ్ళిపోయాడు. నేను ఆ విషయాన్ని గ్రహించాను. కాని 'నేను పరువు గల మధ్యతరగతి కుటుంబం కావున నేను ఎవరికి ఈ విషయాన్ని చెప్పలేదు. తరువాత కొన్ని రోజులకు నా భార్య పుట్టింటికి వెళ్ళింది. భాస్కర్ అనే 26 సంవత్సరాల యువకుడుతో, వేరే గ్రామం వెళ్తే అక్కడ 48 సంవత్సరాల వ్యక్తితో, పక్క వూరులో నివాసం మారితే అక్కడ 34 సంవత్సరాల యువకునితో సంబంధం పెట్టుకొని పిల్లల్ని కన్నది. "ఓ భార్య నీ పిల్లలు నా వారు కారు నేను నీతో సంసారం చేయలేనని చెప్పాను. ఆ విషయాన్నే వారి తల్లిందండ్రులకు చెప్పాను. ఆమె పిల్లలపై నాకు ఏ మాత్రం ప్రేమ లేదు. నా విషయం మా ఆర్గనైజేషన్‌లో అందరికీ తెలిసింది. అందరూ నా విషయాన్నే చర్చించుకుంటున్నారు. నాకు జీవితంపై విరక్తి కలుగుతోంది.

ప్రతిపాదనలు : 1) ఈ సందర్భంలో ఆమె పిల్లల భవిష్యత్తు పట్ల ఆమె ఒక్కతే ఆ పిల్లల్ని సమగ్రంగా పెంచగలదా? 2) భారతదేశంలో ఇలాంటి సమస్యలు 50 శాతానికి పైగా ఉన్నాయని నా ఉద్దేశం. 3) పుట్టిన ప్రతివాడు వివాహం చేసుకోవాలన్న నిబంధన తీసివేయాలి. 4) వివాహాలను చేసుకొనేటప్పుడు ప్రభుత్వం కొన్ని నిబంధనలు చేయాలి.

నా ప్రతి చర్య :

1) నా భార్యకు పుట్టిన పిల్లల తండ్రులపై '497' సెక్షన్ ప్రకారం కేసు వేయాలనుకుంటున్నాను.

2) 19వ ఆర్టికల్ ప్రకారంగా ఏ వ్యక్తి అయినా, ఎక్కడైనా జీవించవచ్చు. దీనిపై (ప్రాథమిక హక్కుపై) వారిపై కేసు వేయాలనుకుంటున్నాను.

ఇంకా కొన్ని సలహాలు, సూచనలు చేసి తెలుపగలరు.

– శ్రీరామ్

మీరు రాసిందాంట్లో ఎంత నిజం ఉందో తెలవదు. కాని మీరు మాత్రం అనుమానాలతోనే కాపురం చేస్తున్నారనేది నిర్వివాదాంశం. పెండ్లయిన మరునాడే మీరు 50 సంవత్సరాల పెద్దాయనతో శంకించారు. అంటే ఇంక మీరు నడికారు వారితో మాట్లాడితే ఊరుకుంటారా? పిల్లలు పుట్టకముందే అనుమానించారు. పిల్లలు పుట్టాక అనుమానించకపోతే ఆశ్చర్యపోవాలి! మీరు స్వతహాగా అనుమానాల గని అని అర్థం అవుతోంది. మీరు మీ ఇల్లాలిని అనుమానిస్తూ మాట్లాడుతుంటే అది అందరూ అలుసుగా తీసుకొని ఎవరైనా, ఎక్కడైనా చర్చిస్తారు. మీలో కలిగిన అనుమానం మీ జీవితానికి ముగింపు పలకమనే దాకా వచ్చింది అంటే మీరు ఇప్పటివరకు మీ భార్యని ఎంత సూటిపోటి మాటలతో కాల్చి ఉంటారో ఊహించుకోవచ్చు. పిల్లలు మీ వారు కాదు అనే గట్టి నిర్ణయానికే వచ్చారు అంటే మీ మగతనం మీద మీకే ఎంత అనుమానమో తెలుస్తుంది. ఇక మీ ప్రతిపాదనలు మీ అనుమానాల్లాగే వున్నాయి. మీ పిల్లల్ని మీరు ప్రేమించడం కన్నా మీలో అంతకుముందు పుట్టిన 'అనుమానం' అనే దానిపైనే మీకు ప్రేమ ఎక్కువ. అలాంటి మీకు మీ ప్రతిపాదన-1 లాగా పిల్లల పెంపకంపై అనుమానం ఎందుకు? ప్రతిపాదన (2) లాగ దేశం అంతా మీలా ఉందనుకునే అనుమానం, మీ అనుమానాన్ని ఇతరులకు ఆపాదించడం తప్పు (3) పుట్టిన ప్రతివాడు వివాహం చేసుకోవాలనే నిబంధన ఏ చట్టంలో లేదు. అది వ్యక్తిగతం. (4) కచ్చితంగా మీ లాంటి వాళ్ళకు అనుమానపడవద్దనే నిబంధన చేయాల్సిందే. ప్రతిచర్య : 1) మీరు ఎంతవరకు నిరూపించుకోగలరో నిర్ధారించుకోండి. అది తప్పని తేలితే మీరేం సమాధానం చెబుతారో తేల్చుకోండి. 2) మీరు ఎక్కడైనా జీవించే హక్కు వుంది. దానికి ఎవరు అడ్డు వచ్చారు? ఎవరైనా మిమ్మల్ని ఉండొద్దని చెప్పలేదు గదా. ముందుగా మీరు సైక్రియాట్రిస్టుని కలిసి అనుమాన పెనుభూతాన్ని పారద్రోలండి. అది మీ కుటుంబాన్ని, మీ జీవితాన్ని మలుపు తిప్పుతుంది.

హ్యాపీ బర్త్‌డే

(5-12-2004నుండి 11-12-2004వరకు)

జ్యోతి వెంకట పవన్ సాయితేజ
డిసెంబర్-8
శారదాదేవి- ప్రసాదరావు
యర్రగొండపాలెం-ప్రకాశం

అరవింద్
2 సం॥. 8-12-2002
అరుణ-ఎల్లయ్య
పోతారెడ్డిపల్లి-మ॥నగర్

మణదీప్
3సం॥, 8.12.2001
సరిత-గోపాల్
గడివేముల-కర్నూలు

వి. సాయికృష్ణ రోహిత్(బబ్లు)
డిసెంబర్-9
రేవతి-ప్రసాదరావు
పెమబల్లి

ఎస్. సుధీర్
9సం॥, 9.12.1995
సూర్యకుమారి-శ్రీరామమూర్తి
కుందనపువీధి-శ్రీకాకుళం

బి. ఆదిత్యసాయి కుమార్
1సం॥, 10.12.2003
చంద్రవతి-అన్నాజి
మాధవదార-విశాఖ

ఆర్. పాండు రంగారెడ్డి
3సం॥, 10.12.2001
విజయలక్ష్మి-రామిరెడ్డి
కేదారేశ్వరపేట-విజయవాడ

యెల్ల రచన(సౌభాగ్యలక్ష్మి)
6సం॥, 10.12.1998
సరిత-పోశెట్టి
వేములవాడ-కరీంనగర్

అత్తిమూరు యామిని
సుజన-శ్రీనివాసులు
కొండాయపాలెంగేట్-నెల్లూరు

ఎస్‌కె. సద్దాం
షాకీరా-షాజహాన్
గాంధీనగర్-నెల్లూరు

సాహిస్తా
షాకీరా-షాజహాన్
గాంధీనగర్-నెల్లూరు

వంశీ
3సం॥2001
భవాని-అప్పలరాజు
బాలాజీనగర్-విశాఖ

గుడిపాటి వికాస్
వరలక్ష్మి-ప్రకాష్
సీతారామ్‌పురం-నల్లగొండ

గమనిక: పదేళ్ళ వయస్సు వరకు గల చిన్నారులందరికీ ఈ 'హ్యాపీ బర్త్‌డే' శీర్షిక కింద ఉచితంగా శుభాకాంక్షలు తెలియచేస్తాం. దీనికి మీరు చేయవలసిందల్లా మీ చిన్నారి పుట్టిన రోజుకు **20** రోజులు ముందుగా ఓ కలర్ ఫొటో జత చేసి పాప లేక బాబు పేర్లతో పాటు తల్లిదండ్రుల పేర్లు, పుట్టినతేదీ, చిరునామా వంటి వివరాలు పంపడమే. ప్రజాశక్తి శుభాకాంక్షలతో మీ చిన్నారి పుట్టిన రోజును ఆనందంగా జరుపుకోండి.

పంపవలసిన చిరునామా:

హ్యాపీబర్త్‌డే, ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, 1-1-298/4 ,
స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

Prajasakti

Calendar 2005

Let there be your wonderful reminder

ప్రతి సంవత్సరం మీ మనస్సును దోచుకుంటున్న
ప్రజాశక్తి మల్టీ కలర్ క్యాలెండర్
ఈ సంవత్సరం మరిన్ని నూతన హంగులతో
మీ ముందుకు రాబోతోంది. ధర రూ॥ 16/-
బుకింగ్ కొరకు ప్రజాశక్తి స్థానిక ఏజంట్లను,
ప్రజాశక్తి జిల్లా, ఎడిషన్ కేంద్రాలను
ఈ నెల 10వ తేదీలోగా సంప్రదించగలరు.

ప్రజాశక్తి

హైదరాబాద్, విజయవాడ, విశాఖ, తిరుపతి, ఖమ్మం, కర్నూలు